
కరీంనగర్ వార్త

బుధవారం 14, డిసెంబర్ 2022 | 16 పేజీలు



## కేసీఆర్‌కి కొండగట్టు బాధితులు గుర్తుకు రారా..?



2లో...

ప్రతి ఏటా కోట్ల రూపాయల పన్ను ప్రభుత్వానికి ఎగవేత

మామూళ్ల మత్తులో అధికారులు

# జోరుగా జీరో పత్తి వ్యాపారం



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి తర్వాత అధికంగా రైతులు సాగు చేసేది పత్తి. పండించిన పత్తిని రైతులు సిసిఎస్ ద్వారా ప్రభుత్వ అధికారులు రైతుల వద్ద మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి. ఈ సీజన్లో పత్తి మార్కెట్‌లో 9 వేల వరకు అధిక ధర పలికింది. 15 రోజుల నుండి మార్కెట్లో పత్తి రైతుల వద్ద దళారులు ప్రతి గ్రామంలో ఆటోలో తిరుగుతూ సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన పత్తిని పెద్ద దళారులకు ఇతర రాష్ట్రాలకు తరలించే వారికి విక్రయిస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్ రిజిస్టర్ చేసుకొని నామమాత్రంగానే ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్నారు. జీరో వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. తెలంగాణ పత్తి మహారాష్ట్రలోని నాగపూర్‌కు తరలి వెళ్తుంది. ప్రతిరోజు సుమారు ఒక్క దళారి సెంటర్ నుండి 25 లారీలు మహారాష్ట్రకు తరలిస్తున్నారు.

2 లో..



2 లో..

రాజన్న సిరిసిల్లా జిల్లాలో సహకార ఎన్నికల

# సందడి

మొదటి రోజున 12 నామినేషన్‌ల స్వీకరణ

అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా సెస్ ఎన్నికలు

15 డైరెక్టర్ స్థానాలు... 80,130 మంది ఓటర్లు

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో విద్యుత్ వెలుగులు అందిస్తున్న సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలకవర్గం సభ్యుల ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు ఈ సారి సెస్ ఎన్నికల్లో బిఎస్పీ మద్దతుదారులు కూడా పోటీ చేయనున్నారు. ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ మంగళవారం నుంచి ప్రారంభం కావడంతో రాజకీయ వాతవరణం వేడేక్కింది.

దేశంలో విప్లవాత్మకమైన మార్పుకు

# బిఆర్ఎస్‌తో శ్రీకారం

మంత్రి గంగుల కమలాకర్

2 లో..



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభతవార్త:** భారతదేశంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురావలని ముఖ్యమంత్రి కేసీఆర్ బావిస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభానికి వెళ్తున్న సందర్భంగా మంత్రి, హైదరాబాద్‌లో ఈ వాఖ్యలు చేశారు. బుధవారం రోజున మధ్యాహ్నం బిఆర్ఎస్ కార్యాలయాన్ని ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

## ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ సబ్యసాచీ ఘోష్



2లో...

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** వాస్తవ పరిస్థితుల ఆధారంగా పొరపాట్లకు ఆస్కారంలేని,పారదర్శకమైన తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ సబ్యసాచీ ఘోష్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# కేసీఆర్‌కి కొండగట్టు బాధితులు గుర్తుకు రారా..?

**మొదటి పేజీ తరువాయి...**

**- పేదోళ్ల ఉసురు, పాపం తగలక తప్పదు**

**- కేసీఆర్‌కి కౌంట్ డౌన్ మొదలైంది**

**- వచ్చే పేద ప్రజల ప్రభుత్వంలో అందరికి న్యాయం**

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్**



**మల్యాల, ప్రభాత వార్త:** నాలుగేళ్ళ క్రితం దేశంలోనే అత్యంత పెద్ద ప్రమాదం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్డుపై బస్సు బోల్తా పడ్డ సంఘటనలో 65 మంది అమాయక పేద ప్రజలు ప్రాణాలు పోతే సిఎం కేసీఆర్ మాత్రం కనీసం వారిని పరామర్శించకుండా, వారి కుటుంబాలను పట్టించుకోకపోవడం వారి ఉసురు పాపం తగలక మానదని, ఈ ఎఫెక్ట్ కేసీఆర్ కుటుంబానికి కౌంట్ డౌన్ మొదలైనట్టేనని రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ విమర్శించారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు దిగువ స్టేజీ వద్ద ఆంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ రోడ్డులో బస్సు దుర్ఘటన జరిగిన స్థలానికి వెళ్ళి ప్రమాదంలో ప్రాణాలు పొగొట్టుకున్న వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వానికి పేద ప్రజలు ప్రాణాలు అంటే లెక్కలేవా...? పక్క రాష్ట్రం పంజాబ్‌కు వెళ్ళి చెక్కులు ఇవ్వడానికి సమయం తీరుతుంది. ఎవరైనా పోతే వారిని పరామర్శించడానికి టైం దొరుకుతుంది కానీ కొండగట్టు బాధితులు యాదికి రారా అని బండి ప్రశ్నించారు. ఘాట్ రోడ్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలు చిల్లిగవ్వలేక తల్లడిల్లుతున్నారని, ఇప్పటికి ప్రమాద బాధితులు అంగవైకల్యాలతో కుటుంబాలు రోడ్డున పడి అవస్థలు పడుతున్నకూడా సిఎం కేసీఆర్ జగిత్యాల పర్యటన సందర్భంగా కనీసం వారి ఊసెత్తకపోవడం సిగ్గుచేటని బండి విమర్శించారు. బాధితులు ఇప్పటికి వైద్యానికి చేతిలో డబ్బు లేక పెన్షన్, ఉపాధీ లేక కుటుంబాలు కన్నీరు మున్నీరు అవుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరితే పర్యటన అడ్డుకుంటారని బాధితులు పోలీసులు ద్వారా నిర్భంధాలకు గురి చేయడం దుర్మార్గం, మానవత్వం లేని చర్య అని, పేదల ఉసురు తగిలి ప్రభుత్వం దిగిపోవడం ఖాయం అని ఆయన అన్నారు. కొండగట్టు అభివృద్ధికి వంద కోట్లు కేటాయిస్తామన్నా సిఎం ప్రమాద ఘటనలో పేదలు ప్రాణాలు పోతే ఇప్పటికి 20 మంది ఆసుపత్రుల్లోనే వైద్యం పొందుతున్న వారిని పట్టించుకునే సోయిలేదని, కుటుంబాలు రోడ్డు పాలైనా వారి గురించే పట్టించుకోని సిఎం, ఐదేళ్ళ కింద 5 కోట్లతో మెట్ల దారి, మాల విరమణ పనులు ఇంత వరకు కొలిక్కి రాలేదని, దుర్ఘటన జరిగిన అనంతరం చేసింది ఏందయ్యా అంటే ప్రమాద స్థలం వద్ద గోడకట్టి విడిచిపెట్టారని ఆయన విమర్శించారు. సిఎం జగిత్యాల పర్యటనలో బాధిత కుటుంబాల గురించి ప్రస్తావన చేయకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు చర్చ మొదలైందన్నారు. కనీసం ఇప్పటికైనా బాధితులకు అండగా ఉండి వారిని ఆదుకుంటామని కేసీఆర్ హామీ నిలబడితే బాధితులతో వచ్చి సిఎం ఫోటోకు పాలాభిషేకం చేస్తామని కూడా బండి సవాల్ చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ మునిగిపోయినా పట్టించుకోరు, మద్దుట్లలో లిఫ్ట్ ఇరిగేషన్ కి 40 లక్షలతో అయ్యేదానికి ఇప్పటికి చేయకుండా ఎక్కడ ఇతరులకు పేరు వస్తుందేమోనని, దానికి 40 కోట్లు ఇస్తామని కేసీఆర్ జూటా మాటలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయేది పేద ప్రజల ప్రభుత్వమని, కొండగట్టు బాధితులకు తాము అండగా ఉంటామని, ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆయన హామీ ఇచ్చారు. తమ పాదయాత్ర ముగిసిన అనంతరం మళ్ళీ కొండగట్టుకు వస్తానని కూడా ఆయన తెలిపారు.

**పిలవకున్నా వెళ్ళి ప్రచారం చేసేది కేసీఆర్...:** టిఆర్ఎస్ ను బిఆర్ఎస్‌గా మార్చుకున్న కేసీఆర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు బండి మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ను ఎవరు పట్టించుకోరని, ఏ రాష్ట్రం నుండి కూడా ఆహ్వానం లేకున్నా కేసీఆర్ మాత్రం వెళ్ళి ప్రచారం చేసుకుని ఇక్కడ గొప్పలు చెప్పుకోవడం అలవాటేనని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అంతా ప్రిపేడ్, పోస్ట్ పెయిడ్ లీడర్ షిప్ నడుస్తుందని, ప్రజాస్వామ్యం పత్రిక స్వేచ్ఛను నోరు నొక్కింది ఎవరో అందరికి తెలిసిందని బండి విమర్శించారు. మహిళలు ఏడిస్తే కళ్ళ నుండి నీరు రాదని వచ్చేది నిప్పులేనని ఎమ్మెల్సీ కవిత పేర్కొనడం కూడా హాస్యాస్పదంగా ఉందని కొండగట్టులో బస్సు బాధితుల నుండి నీళ్ళు వస్తున్నాయా నిప్పులు వస్తున్నాయా తెలుసుకోవాలన్నారు.

**15న ముగింపు కార్యక్రమానికి తరలిరావాలి...:** ఈనెల 15న తన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు కార్యక్రమం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఉంటుందని కార్యక్రమానికి బిజెపి అధ్యక్షులు జేపి నడ్డతో పాటు ఇతర ముఖ్య నేతలు వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా బండి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు శ్రావణ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ నెల ఐదున సెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 13,14,15 తేదిలలో నామినేషన్‌లను జిల్లా కేంద్రంలోని సెస్ ప్రధాన కార్యాలయంలో స్వీకరిస్తున్నారు. ఈ నెల 16న నామినేషన్‌ల పరిశీలన, 17న నామినేషన్‌ల ఉపసంహరణతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. ఈ నెల 24న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు జరిగిన తరువాత 26న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ నెల 27న ఎన్నికైన డైరెక్టర్‌లు చైర్మన్‌ను ఎన్నుకుంటారు. మొత్తం జిల్లాలో సెస్ పరిధిలో 15 డైరెక్టర్ పదవులుండగా ఇందులో ఒకటి ఎస్సీకి, ఇద్దరు మహిళలకు, 12 జనరల్ స్థానాలకు కేటాయించారు. మొత్తం 87,130 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికార బిఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అలాగే మంత్రి కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను హైదరాబాద్ ప్రగతిభవన్‌కు సోమవారం పిలుపించుకుని సెస్ ఎన్నికలపై చర్చించారు. పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించాలని నాయకులకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇప్పటికే సెస్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై చర్చించారు. అధికార పార్టీకి దీటుగా అభ్యర్థులను బరిలోనిలుపాలని చూస్తున్నారు. అలాగే బిజెపి పార్టీ కూడ తమ అభ్యర్థులను రంగంలో దింపి సత్తా నిరూపించుకునేందుకు సిద్దమైంది. ఈ సారి ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ బలపర్చిన అభ్యర్థులు రంగంలో ఉండనున్నారు. బిఎస్పీ పార్టీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించి సెస్ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. దీంతో సెస్ ఎన్నికలు ఈ సారి రసవత్తరంగా మారనున్నాయి. సెస్‌పై జెండా ఎగురవేసి తమ సత్తా చాటాలని బిఆర్ఎస్ పట్టుదలగా ఉండగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడ అందుకు తగ్గట్లు వ్యూహాలు రూపొందించుకుంటూ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. జిల్లాలో సెస్ సంస్థకు వందలాది కోట్ల ఆస్తులు ఉండగా చైర్మన్, డైరెక్టర్‌ల పదవులకు ప్రోటోకాల్, పలుకుబడి ఉండడంతో ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. పార్టీ రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికి ఆయా పార్టీల కండువాలు కప్పుకుని నేతలు ప్రచారం నిర్వహిస్తారు.

## దేశంలో విప్లవాత్మకమైన మార్పుకు బిఆర్ఎస్‌తో శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో రాబోయేది రైతు సర్కారే అని,రైతుల కోసం దేశమంతా 24 గంటలు ఉచిత కరెంట్ ఇవ్వాలని సీఎం కేసిఆర్ చూస్తున్నట్లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంను 8 సంవత్సరాల పాలనలో,దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయే వాటిని దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ ద్వారా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు.పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం ఢిల్లీలో ప్రత్యేకంగా నిర్మించిన వేదశాలలో రాజశ్యామల యాగం,ప్రత్యేక పూజలు కేసిఆర్ చేస్తారని తెలిపారు.మంత్రి గంగుల వెంట మేయర్ సునీల్ రావు,చల్ల హరిశంకర్,నందేల్లి మహిపాల్,సయ్యద్ అంజాద్ ఆలీలు ఉన్నట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.



## జోరుగా జీరో పత్తి వ్యాపారం

**మొదటి పేజీ తరువాయి...**



ఒక్క పత్తి సీజన్ అయిపోయే వరకు ఒక్క దళారి ఇలా 500 లారీల వరకు మహారాష్ట్రకు పంపిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో ఇలా రెండు పెద్ద దళారి సెంటర్లు ఉన్నాయి. ప్రతినెల తాత్కాల్ వ్యవసాయ మార్కెట్ ఆఫీసులో ఇంత పత్తి వ్యాపారం చేసామనేది అధికారులకు చూపాలి. వ్యాపారం చేసేది కొండంత చూపించేది గోరంత. ఒక్క లారీలో 100 టన్నుల పత్తిని లోడ్ చేస్తున్నారు. ఈరోజు పత్తి ధర రూ.8 వేల 200 రూపాయలు ఉంది. ఒక్క లారీలో 100 టన్నుల పత్తికి 1 శాతం వ్యవసాయ మార్కెట్ పన్ను కట్టాలి. పత్తి లోడుకు సుమారు 8 లక్షల రూపాయలు అవుతుంది. మార్కెట్‌కు 1 శాతం అంటే రూ.8500 పన్ను కట్టాలి. మరియు జీఎస్టీ కూడా ప్రభుత్వానికి 8 వ్యాపారులు చెల్లించాలి. ఎలాంటి పన్నులు జీఎస్టీలు ప్రభుత్వానికి చెల్లించకుండా కోట్లలో ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా మోసం చేస్తున్న దళారులు. జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వం పన్నుల రూపం వచ్చే భారీగా నష్టపోతుంది. దారి వెంట వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టులు ఉన్న మార్కెట్ పన్నులు అడగడం లేదు. మార్కెట్ పన్ను రసీదు చింపితే మాకేం వస్తుందని లారీలు వ్యాపారులు ఇచ్చింది తీసుకొని లారీలను మహారాష్ట్రకు తరలి వెళ్లేలా చేస్తున్నారు. గ్రామాల్లో తిరుగుతూ పత్తి రైతులను తూకం వేసేటప్పుడు అందులో కూడా దళారులు కాంటా కొడుతూ మోసం చేస్తున్నారు.గోదాంలో పత్తిని నిల్వచేసే దళారులు ఎలాంటి ఫైర్ సేఫ్టీని లేకుండానే గోదాములు నిర్వహిస్తున్నారు. జీరో పత్తి వ్యాపారం చేసే దళారులను అడ్డుకట్ట వేసి ప్రభుత్వానికి రావాల్సిన పన్నులను కట్టించి జీరో వ్యాపారం చేయకుండా అరికట్టాలని రైతులు అంటున్నారు.

## పోడు భూముల పట్టా ఇస్తాలేరని వ్యక్తి ఆత్మహత్యయత్నం

**- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** మూప్పై ఏళ్లుగా అటవీ భూమి సాగుచేసుకుంటున్న తనకు పోడు భూమలు సాగు కింద అధికారులు పట్టా ఇస్తాలేరని వ్యక్తి ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి వివరాలు ఉన్నాయి. కోనరావుపేటకు చెందిన దండుగుల కనకయ్య(60) అనే వ్యక్తి చెట్టుకు ఉరెసుకుని ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. శివంగాళపల్లి గ్రామ శివారులో గల అటవీప్రాంతంలో గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటుండగా, నిత్యం అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని, అదేవిధంగా పక్షం రోజుల క్రితం జరిగిన పోడు భూముల సర్వేలో తన పేరు లేకుండా చేశారని ఆందోళనకు చెందిన కనకయ్య ఆత్మహత్యయత్నంకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా కనకయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడని, తమకు గుంటెడు భూమి లేదని, సాగు చేసుకున్న భూమిని పట్టా ఇవ్వాలనీ వేడుకుంటున్నారు. కనకయ్య కొద్ది రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని, మనోవేధనకు చెందిన కనకయ్య చెట్టుకు లుంగితో ఉరి వేసుకుంటుండగా,అటుగా వెళ్లుతున్న శివంగాళపల్లికి చెందిన వ్యక్తి చూసి అడ్డుకోవడంతో కనకయ్యను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు.

# కుటుంబ పాలన విముక్తి కోసమే ప్రజా సంగ్రామ యాత్ర

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి**

రామడుగు ప్రభాతవార్త:

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకాన్ని నలుగురు కుటుంబ సభ్యులు పాలిస్తున్నారని వారి కబంద హస్తాల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించడం కోసమే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా స్వామ్యం లేకుండా పోయిందని అందుకే కుటుంబ పరిపాలన చేతిలో దగాకు గురవుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర చెపట్టారని గంగాడి క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ 15న కరీంనగర్‌లో జరుగుతుందని దాదాపు56 నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారని ముగింపు సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని అందుకోసం ప్రతి బూత్ నుండిపెద్ద సంఖ్యలో కార్య కర్తలను, పార్టీ అభిమానులను తర లించా లని పిలుపునిచ్చారు. కాగా ఈనెల 14న కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలంలో ప్రజా సంగ్రామ యాత్ర ప్రవేశిస్తు న్నందున కార్యకర్తలు బండి సంజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలకడానికి తరలిరావడానికి యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, తిరుమలపూర్ ఎంపిటిసి మోడి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు రాంకిషన్, పొన్నం శ్రీనివాస్, జిన్నారపు విద్యాసాగర్, శక్తి కేంద్ర ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు అప్డేట్ తప్పనిసరి

**-తాహసీల్దార్ చల్లా**

రామగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త



ఆధార్ కార్డులను పొంది పదిసంవత్సరాలు గడిచిన ప్రతి ఒక్కరు మళ్ళీ నూతనంగా ఆధార్ కార్డును అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల తాహసీల్దార్ చల్లా రాంమోహన్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రత్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యక్రమంలో నిర్వహిస్తున్న ఆధార్ కార్డు అప్డేట్ సెంటర్‌ను ఆయన పరిశీలించి ప్రారంభించి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులను పొంది పదిసంవత్సారాలు గడిచిన ప్రతి ఒక్కరు మళ్ళీ నూతనంగా ఆధర్ కార్డును అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. లేదంటే కొన్ని ప్రభుత్వ పథకాలు పొందే క్రమంలో చిన్నచిన్న సాకేతిక సమస్యలు తలేత్తున్నాయని అన్నారు. దీనిని గమనించి ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఆయన వేంట తదితరులున్నారు.

## ఆధార్ కార్డు అప్‌డేట్ తప్పనిసరి

**- తహశీల్దార్ చల్లా రాంమోహన్**

రామగిరి, ప్రభాతవార్త.

ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాల్సిన అవశ్యకత ఉందని ఉందని రామగిరి తహశీల్దార్ చల్లా రాంమోహన్ అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామ పంచాయతీలో క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డు ఒరిజినల్‌తోపాటు లింక్ కింద రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ఓటర్ కార్డు, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ వెంట తీసుకొని వచ్చి లింక్ చేసుకోవాలని కోరారు. వీటితో ఆధార్ లింక్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆధార్ లింక్ లేకపోతే ప్రభుత్వ పథకాలైన పెన్షన్, రేషన్, ఇతర పథకాలు ఆగిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఆర్‌ఐలు దుసా సతీష్, పి.సంపత్, సెక్రటరీ పెండ్లి రమ్య, ఆధార్ కేంద్ర నిర్వహకులు ముడుసు శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తున్నారు

**బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి**

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపల్ కార్యాల యంలో అత్యవసర సమావేశం మంగళ వారం జరుగగా ఎజెండాలోని మూడవ అంశం టిఆర్‌నగర్ 47వ వార్డులో పార్కు కొరకు 50 లక్షలు కేటా యించడం జరిగిందని,కేవలం అధికారం పక్షం వారి ఇష్టానుసారంగా పార్కు కొరకు కేటాయించిన డబ్బులను డైవర్ట్ చేసి రోడ్లు డ్రైనేజీల పేరిట పనులు చేయాలని తీర్మానం చేస్తున్నారని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి పేర్కొన్నారు.కావున అట్టి బడ్జెట్‌ను మళ్ళీ వేరే పార్కులకు వాడాలి తప్ప ఇష్టానుసారంగా వ్యవహరించటం సరికాదని జీవోను ఉల్లఘిస్తున్నారని కృష్ణహరి అన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన రైతు పాదం లచ్చయ్య (50) అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవార ఉదయం మృతి చెందాడు. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లచ్చయ్య సోమవారం తన పొలం వద్దకు నారుకు నీరు పెట్టెందుకు వెళ్లాడు. మోటారు కరంటు సరఫరా కాకపోవటంతో పొలం సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద కెళ్లి చూసాడు. ఫీజ్ వైరు తెగి ఉండటంతో ఫీజ్ వైరు సరిచేసేందుకు ప్రయత్నం చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కాళ్లు, శరీర భాగాలు, చేతులు త్రీవంగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయాలయ్యాయి. ఆతని భార్య గమనించి అరవటంతో సమీప రైతులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య పాదం రాజేశ్వరి పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి కుటుంబానికి బీజేపీ నాయకుల ఆర్థికసాయం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల రామన్న కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా పలువురు బిజెపి నాయకులు రూ.26 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం రామన్న బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతుండగా, కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య చికిత్స కోసం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్ రూ.10వేలు పంపించగా ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం రూ.5 వేలు, మండల బిజెపి నాయకులు కలిసి రూ.11 వేలు జమచేశారు. ఇట్టి విరాళాలను బిజెపి నాయకులు రామన్న కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి సత్యం, బెజ్జారపు లవణ్, సంగెపు గంగారాం, బండారు లక్ష్మణ్, అప్పాల మల్లేష్, కస్తూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రారంబించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలోని శాంతినగర్ ప్రధాన రహదారిని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ శాంతినగర్‌లో వర్షం కురిసినప్పుడల్ల ప్రధాన రహదారి వరద నీరు రహదారిపై రవడంతో ప్రజలకు ఇబ్బందులు పడడంతో సమస్య పరిష్కరంకు డ్రైనేజి నిర్మాణం చేపట్టి,రహదారి నిర్మించుకోవడం జరిగిందన్నారు. జంక్షన్ అభివృద్ది చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అడగట్ల మాదవి,జాగిరి శైలు, మురళి,గంప కైలసం,శ్రీకాంత్, గీత, కాంట్రాక్టర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పిల్లల ఎదుగుదల దినోత్సవ వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ పంచాయితీ పరిధిలో అన్ని అంగన్‌వాడి కేంద్రాలు సామూహికంగా పిల్లల ఎదుగుదల దినోత్సవ వేడుకలను ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ బరువున్న పిల్లలను వయసుకు తగ్గ ఎత్తులేని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహాన కల్పించారు. అనంతరం పిల్లలకు మంచి పోషకాహారంతో పాటు బాలమృతంను లడ్డు రూపకంగా,ఇడ్లీ రూపకంగా, దోశ రూపకంగా గాని తినిపించాలని సూచించారు. అదేవిధంగా ఆకుకూరలు, పప్పులు, పాలు, గుడ్లు, లాంటి పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయప్రద, గ్రామ సెక్రటరీ ఆశాలు, సిఏలు, పిల్లలు, తల్లులు, అంగన్‌వాడి టీచర్లు తదితతరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల కేంద్రంను వినియోగించుకోవాలి

రామగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త



సెంటినరీకాలనీ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేపు కల్వచర్ల గ్రామంలో నిర్వహించే ఉచిత కంటి పరీక్షల కేంద్రంలో కంటి చూపు సమస్యలున్న వారు పరీక్షించుకొని దీనిని సద్వినియోగించుకోవాలని అధ్యక్షులు మూల్కూరి శ్రీనివాస్ బుధవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లడారు. లైన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు బి.బాబురావు సూచనలతో కరీంనగర్ రేకుర్తి లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కంటి పరీక్షల ఆపరేషన్స్‌ను పేద ప్రజలకు చేరవేయాలని సమాజిక బాధ్యతతో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సెంటినరీకాలనీ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో ఉచితంగా కంటి సమస్యలు ఉన్న వారిని పరీక్షించి అవసరం ఉన్న వారికి ఆపరేషన్స్ చేయించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. దీనిని కల్వచర్ల గ్రామంలోని వారికి కంటి సమస్యలుంటే వారు సద్వినియోగించుకోవాలని అధ్యక్షులు మూల్కూరి శ్రీనివాస్ కోరారు.

## పట్టణానికి చెందిన పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ టీఆర్ఎస్ యూత్ నాయకులు 25వ వార్డుకి చెందిన ఆయిల్నేని కోటేశ్వర రావు తల్లి పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మర ణించగా వారి కుటుంబ సభ్యు లను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సం జయ్ కుమార్. అనంతరం 12వ వార్డు ఉప్పరిపేట్‌కి చెందిన భగవంతరావు తల్లి నర్సమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు దామో దర్‌రావు, ఆరుముల్ల పవన్,నాచుపల్లి రెడ్డి,మదన్‌మోహన్‌రావు, రాజేశ్వర్ రావు, ఉప్పరి రెడ్డి,రాజేశ్,క్రాంతి,సంగెపు శ్రీను,మహేష్, సంజయ్,ఉదయ్, తదితరులు ఉన్నారు.

# పేదవారికి కష్టం వస్తే అండగా నిలుస్తాం

**- రాబోయే కాలంలో హమాలీ కాలనీలను నిర్మిస్తాం**
**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



పేదవారికి కష్టం వస్తే తాము అండగా నిలబడి వారిని ఆదుకుంటామని అదేవిధంగా రాబోయే కాలంలో హమాలీ కాలనీలను నిర్మాణం చేసేవిధంగా ప్రణాళికలను ఏర్పాటు చేసుకుంటున్నామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని హమాలీ సంఘం సభ్యులకు ఆయన పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల వారి ఓట్లతో గెలిచిన వ్యక్తులు బలహీనవర్గాలను పట్టించుకోవటం లేదన్నారు. నియోజకవర్గంలోని విగ్రహాలపైన చర్చ జరగాలన్నారు. మంథని ప్రాంతంలోని హమాలి సంఘం నుండి వెళ్లిన కొంతమంది సంఘాన్ని రెండుగా చీల్చే ప్రయత్నం చేశారని ఆనాడు శ్రీపాదరావు స్పీకర్గా ఉన్న సమయంలో హమాలి సంఘానికి అండగా నిలిచి సంఘంలో రాజకీయం వద్దని అడ్డుకున్నా మన్నారు. హమాలి సంఘం ఒకటిగా ఉంచే విధంగా చేసిన ఘనత తమకే దక్కు తుందన్నారు. మహానీయులకు కేవలం వారి కులానికే పరిమితం చేశారని ఆయన అన్నారు. గత పాలకులు మహానీయుల చరిత్రను ప్రజలకు కనిపించ కుండా చేశారన్నారు. అంబేద్కర్ పేరుతో బతికే కొంతమంది బాని సలకు చరిత్రతెలుసుకుంటే తెలివి వస్తుంద న్నారు. చరిత్ర తెలుసు కోకుండా బానిసత్వంలో మగ్గుతు న్నారన్నారు. తాను లేకపోతే కాంగ్రెస్ నాయకులు హమాలీ సంఘాన్ని పట్టించు కునే వారు కాదన్నారు. హమాలి కార్మికుల సంక్షేమం కోసం తాము ఆలోచన చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు వికె రవి, కుర్రు లింగయ్య, సర్పంచ్ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్తో పాటు హమాలి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## అయ్యప్ప స్వామి కృపతో అందరు సుభిక్షంగా ఉండాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



శ్రీ అయ్యప్పసా ్వమి కృపతో అందరు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శ్రీ అయ్యప ్పస్వామి దేవాలయంలో తన సోదరుడు చందుపట్ల అనిల్రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామివారికి పడిపూజ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం తన తండ్రి మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి ఆధ్వర ్యంలో అయ్యప్ప భక్తులతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షం మంథని నియోజకవర్గం ప్రజలపైన ఎల్లప్పుడు ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన పడిపూట, భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డితో పాటు బిజెపి నాయకులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

కరీంనగర్ భగత్నగర్,ప్రభాతవార్త:



ఈ నెల 15న కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న,5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని బిజెపి మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్ అన్నారు.మంగళవారం కరీంనగర్లోని 22వ డివిజన్లో బహిరంగా సభను విజయవంతం చేయాలని,ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిని చేశారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలన చేతిలో బంధి అయిందని ఆరోపించారు.విముక్తి కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తపై ప్రతీ ఒక్కరూ సమయం చేయాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



చెత్తపై ప్రతీ ఒక్కరూ సమయం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2022-23లో భాగంగా 5వ వార్డులోని కాలనీలో ప్లాస్టిక్ కవర్ల ఏరివేత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చెత్తను ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎరివేశారు. వార్డుల్లో కలియ తిరుగుతూ ఇంకా మిగిలి ఉన్న సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులను ఎస్టిమేషన్ పూర్తి చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని మున్సిపల్ ఎఇ సతీష్కు తెలిపారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సెలర్ చందా రమాదేవి శ్రీధర్, నాయకులు ఉప్పు రాజ్కుమార్, వెన్నం రవీందర్, మనోజ్, సంపత్, వార్డు ప్రజలు,యువకులు, మున్సిపల్ మెనేజర్ శివ ప్రసాద్, ఎఇ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్, స్వచ్ఛ సర్వేక్షన్ ఇన్ఛార్జి ఆరెపల్లి సురేందర్, శానిటర ఈ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు, రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఉన్నారు.

## పౌర హక్కుల సంఘం నాయకుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బూరం అఅభినవ్ సతీమణి ఇటీవల మరణించారు. కరీంనగర్లోని ఆయన స్వగృహంలో బూరం అభినవన్ను పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పారాకుల సంఘం సభ్యుడు బండారి రాయలింగు, మెడికల్ అసోసియేషన్ సంఘం సభ్యుడు కొత్తూరు రవీందర్ల బృందం పరామర్శించింది. కుటుంబ బాధలను భరిస్తూ సతీమణి ఆకాంక్షలు నెరవేర్చేందుకు తిరిగి ప్రజాక్షేత్రంలోకి అభినవ్ త్వరగా రావాలని, ఆ బాధ నుంచి తొందరగా కోలుకోవాలని వారు విన్నవించారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

డిసెంబర్ 26న జరిగే సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్లో జరిగిన నగర కార్యవర్గ, కౌన్సెల్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2023 సంవత్సరం పార్టీ సభ్యత్వాన్ని జనవరి 31లోపు పూర్తి చేసి జిల్లా కేంద్రానికి సహకరించాలని కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని 50 డివిజన్లలో పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్రానికి ఏజంట్లుగా వ్యవహరిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఈ నెల 31న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. మాటేటి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో నాయకులు గోషిక మోహన్, కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, తొడుపునూరి రమేష్, ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్, మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, పడాల కనకరాజ్, సిరిసిల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, వై.లెనిన్, రెడపాక లక్ష్మణ్, తాళ్లపల్లి సురేందర్, భూమయ్య తదితరులున్నారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



డిసెంబర్ 26న జరిగే సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్లో జరిగిన నగర కార్యవర్గ, కౌన్సెల్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2023 సంవత్సరం పార్టీ సభ్యత్వాన్ని జనవరి 31లోపు పూర్తి చేసి జిల్లా కేంద్రానికి సహకరించాలని కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని 50 డివిజన్లలో పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్రానికి ఏజంట్లుగా వ్యవహరిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఈ నెల 31న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. మాటేటి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో నాయకులు గోషిక మోహన్, కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, తొడుపునూరి రమేష్, ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్, మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, పడాల కనకరాజ్, సిరిసిల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, వై.లెనిన్, రెడపాక లక్ష్మణ్, తాళ్లపల్లి సురేందర్, భూమయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి నేతల పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణ వంక మండలం కోర్కల్ ఎంపిటిసి సంఘ స్వరూప సమ్మయ్య మామ సంఘ కొమురయ్య ఇటీవల మృతి చెందగా మంగళ వారం దశ దిన కర్మ నిర్వహించగా సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, ఎంపిటిసిలు రాంచందర్, లక్ష్మి, భూమయ్య, సర్పంచ్ వరలక్ష్మి, స్వామి కో ఆప్షన్ మెంబర్ హమీద్, మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ విండో చైర్మన్తో పాటు తదితరులు హజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# జగిత్యాల వార్త

# మన ఊరు-మన చరిత్ర పరిశోధనపై అవగాహన సదస్సు

<ins>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</ins>

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో మంగళవారం మన ఊరు-మన చరిత్ర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కే ంద్రంలోని ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొ.గా పనిచేస్తున్న డా.వి.రాజేశం హాజరై మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని కురిక్యాల గ్రామ సమీపంలోని సంస్కృతము, కన్నడ, తెలుగు మొదలగు భాషలకు సంబంధించిన సాహిత్యం లభించిందని, అవే తెలుగు భాషకు సంబంధించిన ప్రాచీన హోదా రావడానికి కారణమయ్యాయని తెలిపారు. మన ఊరు-మన చరిత్ర పరిశోధన అన్న ఆంశం గురించి ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన



ఉండాలని, అప్పుడే ఆ గ్రామం ప్రాముఖ్యత తెలుస్తుందని గుర్తుకు చేశారు. మన ఊరు-మన చరిత్ర పరిశోధనపై విద్యార్థులు చేసిన పరిశోధన గురించి జిల్లా బాధ్యులు రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తారాని అప్పుడే విద్యార్థులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమీషన్ నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కళాశాలల్లో మన ఊరు-మన చరిత్రపై పరిశోధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి పరిశోధనల ద్వారా గ్రామాలకు ప్రాముఖ్యత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు బిల్ల రాజేంధర్, మనోజ్‌కుమార్, తూము మధుబాబు, అంజయ్య, గట్టయ్య, దోస గణేష్, లక్ష్మినారాయణ, భూలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సారథి ఎమ్మెల్యే సుంకె

<ins>చొప్పదండి ప్రబాతవార్త:</ins>



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అభివృద్ధి సారథిగా చరిత్రలో నిలిచిపోతారని చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి గెలిచి నాలుగు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడారు. జగిత్యాల బహిరంగ సభలో నియోజకవర్గంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి నిధులు కావాలని కోరడంతో ముఖ్యమంత్రి స్పందించి 100 కోట్లు ప్రకటించడం హర్షనియమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ మినుపాల తిరుపతి రావు, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామయాత్రను విజయవంతం చేయండి

<ins>చొప్పదండి ప్రభాతవార్త:</ins>

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ చెపట్టిన ప్రజా సంగ్రామ ముగింపు యాత్రను విజయవంతం చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ నెల 15న కరీంనగర్ నగరంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో బారి బహిరంగ సభ ఉన్నదని జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ముఖ్య అథితిగా బిజేపి జాతీయ అద్యక్షులు జగత్‌ప్రకాష్ నడ్డా హాజరౌతున్నారని తెలిపారు. కార్యకర్తలు అధిక హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## ఉపాధ్యాయులకు సంపాధిత సెలవులు మంజూరు చేయాలి-తపస్

<ins>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</ins>



2022 వేసవి సెలవుల్లో పనిచేసిన జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ సంపాధిత సెలవులు మంజూరు చేసేలా జిల్లాలోని మండల విద్యాధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు జారీచేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివకృష్ణకు మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే తగు ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వొడ్నాల రాజశేఖర్,జిల్లా కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ప్రతిభ పురస్కారాలకు ధరఖాస్తుల ఆహ్వానం

<ins>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</ins>



మున్నూరుకాపు ప్రభిత పురస్కారాలను 2022 ధరఖాస్తులను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మున్నూరుకాపు వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ (హైదరాబాద్) ఆహ్వానిస్తు న్నారని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం పటెండ్ల వాడలోని పుప్పాల నారాయణ,హరి నర్సయ్య పటేల్స్ స్మారక భవన్‌లో ఆయన మాట్లాడారు.సేవా కార్యక్రమంలో భాగంగా డిగ్రీ,పిజీ,ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ,ఎంబి,బిఎ,ఎంసిఎ,ఎల్‌బి,ఎల్ఎల్ఎం, తదితర కోర్సుల్లో మొదటి ప్రయత్నంలో 80 శాతం పైగా మార్కులు సాధించిన మున్నూరుకాపు విధ్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 12 నుంచి 2023 జనవరి లోగా మార్కుల పట్టికతో మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇతర వివరాలకు 040-24658160,24657404 సంప్రదించవచ్చని మున్నూరుకాపు విద్యార్థుల సమాచారం కోసం హరి అశోక్‌కుమార్ తెలిపారు.

## ఇస్రోను సందర్శించిన ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

<ins>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</ins>




పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ఫైనల్, మూడో సంవత్సరం చదువుతున్న ఈసి, ఈఈఈ విద్యార్థులు ఇండస్ట్రియల్ విసిట్‌లో భాగంగా హద్రైరాబాద్‌లోని జిడిమెట్లలో ఉన్న ఇస్రో లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా జరుగుతున్న ప్రక్రియలు, సాటిలైట్స్ యొక్క ప్రాముఖ్యత, సాటిలైట్స్ ఏ విధంగా మనకి, మనవాళ్లకి ఉపయోగపడుతుందని, సాటి లైట్స్‌ను భారత దేశంలో మొట్టమొదటి సారిగా ఎప్పుడు ప్రయోగించారు, ఏ విధంగా ఉపయోగిస్తున్నారనే దానిపై డైరెక్టర్ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ మత యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణ లో వారు మార్గదర్శకంలో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించే విధంగా ఇండస్ట్రియల్ విజిట్స్, ఫీల్డ్ ట్రిప్స్, సెమినార్స్, వర్క్‌షాప్స్ నిర్వహించడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ కో ఆర్డినేటర్స్ కృష్ణయ్య, మధూశేకర్, ఈఈఈ సీనియర్ అధ్యాపకులు అశోక్, తిరుపతి, స్వరూప, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధ్యాపకులు రాజేందర్, సృజన తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గొడిసెల రాజేశ్‌గౌడ్

<ins>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</ins>



జగిత్యాల పట్టణంలోని కటికె వాడలో బుర్ర లక్ష్మణ్‌గౌడ్ సతీమణి బుర్ర లీలావతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి గొడిసెల రాజేశ్‌గౌడ్.వెంట జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్,జిఆర్.దేశాయ్,సల్లూరి రాజుగౌడ్, శివలింగు, విక్రమ్‌గౌడ్ నాయకులు ఉన్నారు.

## కేశోరాం డైరెక్టర్‌తో కాంట్రాక్ట్ యూనియన్ సమావేశం

<ins>పాలకుర్తి, ప్రభాతవార్త.</ins>



కేశోరాం గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్, సిఇఓ రాజన్ రాధాక్రిష్ణన్‌ను కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటి సారిగా ఆయన బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ కర్మాగారంకు వచ్చారు. రాధాక్రిష్ణన్ అత్యున్నత పదవీలో ఉండటం, కార్పొరేట్ స్థాయిలో క్రియాశీలకమైన వ్యక్తి కావడంతో యూనియన్ నాయకులు రాధాక్రిష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య కార్మికులకు సంబంధించిన కొన్ని పెండింగ్ సమస్యలను రాజన్ దృష్టికి తీసుకుపోయారు. సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బేటీలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, సిఎంఓ యు.వెంకటపతి రాజు, ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావు, ఐఆర్ మెనేజర్ వెంకటేశ్వర్లు, ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వరిసాగు పట్ల రైతులకు అవగాహన

<ins>ధర్మపురి, ప్రభాతవార్త :</ins>

డ్రమ్ సీడర్‌తో వరిసాగు చేయడం విధానం గురించి స్థానిక వ్యవసాయ అధికారులు రాయపట్నం గ్రామానికి చెందిన పలువురు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ డివిజన్ కార్యాలయ సంచాలకులు రాంచందర్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి డ్రమ్ సీడర్‌తో వరిసాగు చేయడం పట్ల కూలీల ఖర్చు తగ్గుతుందని, అలాగే విత్తనం మోతాదు తక్కువ అవడమే కాకుండా నాటు వేసిన పొలంలో కంటే వారం రోజుల ముందే పంట కోతకు వస్తుందని వివరించారు. గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడర్‌తో వరిసాగు చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# శరణుగోషతో మారుమ్రోగిన వేములకుర్తి

**-ముద్రవాడి నారికేశం స్వీకరించిన గురుస్వామి భరత్‌కుమార్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం శరణుఘోషతో మారు మోగింది. గ్రామానికి చెందిన గురుస్వామి అంకతి భరత్‌కుమార్ అయ్యప్ప దీక్ష మాల స్వీకరణ తీసుకుని 18సం.లు గడిచిన సందర్భంగా గూడెం గురుస్వాములు చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో అంకతి రాజన్న వెంచర్‌లో అరటి బోదెలతో దివ్య పదునె ట్టాంబడి ఏర్పాటు చేయించారు. నాద స్వరం, భాజభజంత్రీలతో గణపతి, సుబ్ర హ్మణ్యం, అయ్యప్పస్వామి, వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను దీక్షపరుల శరణుఘోషల మధ్య గ్రామంలోని పురవీధులగుండా ఊరేగింపుగా మండపాలకు తీసుకవచ్చి అవహానం చేశారు. పురుషో త్తమా చార్యులు ముద్ర వాడి, కొబ్బరి చెట్టు అందజేసి గురు ఉపదేశం చేసి ఆశీర్వాదించారు. కోరుట్ల ఎమ్మెలే య, తిరుపతి దేవస్థానం కమిటి సభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేసి భరత్‌కుమార్‌ని ఆశీర్వా దించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, దొమ్మటి ప్రవీణ్, బట్టు హరికృష్ణ, వినోద్, బండారి మారుతి, చౌడాల సంజీవ్, ఎలిగేటి రమేష్, పిఎల్‌రెడ్డి, చింతల లవకుమార్, ఆవుట్ల లక్ష్మణ్, నాచుపల్లి రాజ్‌కుమార్, తోట ప్రవీన్, గుజ్జె గంగాధర్, పెంట లింబాద్రి, రాధారపు దేవదాస్, ఆరె రమేష్, ఎడిపెల్లి మురళి, బెజ్జారపు శ్రీనివాస్, కల్లెడ గంగాధర్, లింగంపల్లి గంగాధర్, రుద్ర రాంప్రసాద్, రవి నాయక్, రాజేంధర్‌నాయక్‌లు పాల్గొన్నారు.



## గణిత ప్రతిభ పాటవ పోటీలు


చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టిఎమ్‌ఎఫ్ ఆద్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో ఇంగ్లీష్ మీడియంలో ఎం. ప్రవీణ్ టిఎస్ మోడల్‌స్కూల్ ప్రథమ బహుమతి, డి. అజయ్ జడ్పీహెచ్‌ఎస్ బాలుర చొప్పదండి ద్వితీయ బహుమతి, కె. హర్షిత జడ్పీహెచ్‌ఎస్ బాలికల చొప్పదండి తృతీయ బహుమతి గెలుపొందారు. అదేవిధంగా తెలుగుమీడియంలో బి. శిరిషా జడ్పీహెచ్‌ఎస్ ఆర్నకండ, బి.నిధి, పి. చరణ్ జడ్పీహెచ్‌ఎస్ కాట్నపల్లి ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, కాట్నపల్లి ప్రధానోపాధ్యాయురాలు కె. రవీందర్‌రెడ్డిలు ప్రశాంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్‌ఎఫ్ మండల అద్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి గంగేశం, గణిత ఉపాధ్యాయులు సుగుణాకర్, లక్ష్మయ్య, మల్లేశం, సమత, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:




మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన డాక్టర్ చింతకింది రాజేంద్రప్రసాద్ వసంత దంపతుల కుమార్తె, డా. సి.హెచ్. దీప్తి ప్రసాద్ ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి, తమవంతుగా మీ తరుఫున స్నేహితులు గాని, బందువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులను చెర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహాక ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూసరాము, డోలి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**- బిసి కమీషన్ చైర్మన్‌కు ఫిర్యాదు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పరిధిలోని పెద్ద కల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిసి స్టడి సర్కిల్ విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహ రించిన పెద్దపల్లి జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ నాయకులు బిసి కమీషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఐయుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ అడిగిన విద్యార్థులను నోటికి వచ్చినట్లు దుర్భాషలాడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అవినాష్ హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు సాయి రాం, సంతోష్, రాకేష్ తదితరులున్నారు.

## ముస్లిం స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలి

**-ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఎస్సారెస్పి కెనాల్‌ని అనుకుని ఉన్న ముస్లిం స్మశాన వాటికకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయాలని మర్కాజి ఇంతేజామి కమిటి మిల్లత్ ఎ ఇస్లామియా పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరుతూ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత ముస్లిం స్మశాన వాటికకు ప్రహారీ గోడ లేనందువల్ల ఎవరైనా మృతి చెందగా ఖననం చేసేందుకు ఇబ్బందిగా మారిందని ప్రహరీ గోడ నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఎమ్మెల్యేకు అందించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతానని, ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సాదక్ అబ్దుల్ జావిద్, మహ్మద్ అఫ్రోజ్, సమీ, సిరప్, షంషేర్, దియాబ్, అసిఫ్, ముఖిమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపూర్‌లో వైభవంగా శ్రీ మల్లన్న స్వామి ప్రతిష్టాపన

**-శోభయాత్రలో పాల్గొన్న బస్సులు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో శ్రీగుట్టమీది మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీగుట్టమీది మల్లన్న స్వామి వారి ఆలయంలో ప్రతిష్టాపన ఉత్సవాలు ఐదు రోజులు నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరవనున్నట్లు తెలిపారు. ఈనెల 15న కళ్యాణం, బోనాలు, ఒగ్గుకథ, సాధారణ ఆగ్ని గుండం, నాగవెల్లి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రవి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన భక్తుడు నిర్మల రాజసింహారెడ్డి వెండి సామాగ్రిని స్వామి వారికి కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవి రజిత, పాలెపు దిలిప్, పెరిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా తెలంగాణ జాగృతి సేవల విస్తరణ

**-జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా తెలంగాణ జాగృతి సేవలు విస్తరించి ప్రజలకు అందిస్తామని వారధిగా నిలుస్తూ సేవలు అందిస్తామని అందుకు జాగృతి కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. మంగళవారం తెలంగాణ జాగృతి విభాగం జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ జాగృతి కమిటిలు వేసి సమాజసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, గంగుల శ్రీనివాస్, పొతారపు రమేష్, జుర్రు శ్రీను, పొట్టపల్లి చిన్నయ్య, కడతల వెంకటేష్, బూస రాకేష్, తోట రాజతిరుపతి, మీస వేణు, రంజిత్, నారపాక రవీంధర్, గుండారపు రాజేష్, రేగుంట రంజిత్‌లు పాల్గొన్నారు.

## చేపల చెరువు పూడ్చకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఒకి వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తమకు జీవనాధారమైన చేపల చెరువు ఎర్ర కుంటను పూడ్చకుండా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని మల్లాపూర్ మండల వెంపేట, వెంకట్రావుపేట గంగపుత్ర మత్స్యకార సహకార సంఘ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి ఫిషర్మెన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ వినతి పత్రం మంగళవారం అందజేశారు. వెంపేట గ్రామంలోని ఎర్రగుంట చెరువును క్రీడా మైదానం కోసం పూడ్చుతూ తమ ఉపాధికి గండికొడుతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. సానకులంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మెట్టుసాయికుమార్‌తో కలిసి మెట్‌పల్లి ఆర్డీఒతో కలిసి మాట్లాడారు. మత్స్యకారులకు జీవనాధారమైన చేపల చెరువును క్రీడా మైదానం కోసం పూడ్చుతున్న పనులను వెంటనే ఆపి వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. క్రీడా మైదానం పేరిట చెరువు శిఖను పూడ్చటం సరికాదని తెలిపారు.

## ఘనంగా అశోక్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి, మండల వార్డు సభ్యుల సంఘం అధ్యక్షులు నార్ల అశోక్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, నాయకులు పారునంది జలపతి, జంగా శ్రీనివాస్, నాంపెల్లి శ్రీనివాస్, తిప్పారపు రమణచారి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు

## జిల్లా టి.సెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు సుధీర్



*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

కష్టపడితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అప్పుడే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని జిల్లా టి.సెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు సుధీర్ అన్నారు.మంగళవారం జగిత్యాల మండల టి.సెర్ప్ కార్యాలయంలో విఓల సమీక్ష సమావేశంలో ఆయన హాజరు కావడం జరిగింది.రూరల్ మండల ధర్మారం గ్రామానికి చెందిన విఓఏ జయ కూతురు డి.కావ్య ప్రతిమ మెడికల్ కాలేజి కరీంనగర్ లో ఫ్రీ మెడికల్ సీటు పొందడం,అర్బన్ మండల విఓఏ మమత కూతురు చాతుర్య యుఎస్ఏ అమెరికాలో ఎంటెక్ సీటు పొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.పేదరిక నిర్మూలన సంస్థలో విధులు నిర్వహిస్తూ కష్టపడి వారి పిల్లలను ఇలా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయడం గొప్ప విషయం అని,అలాగే లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మారు సత్తవ్వకి రాష్ట్ర స్థాయిలో మహిళ సాధికారిత అవార్డు రావడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎపియం వోదెల గంగాధర్,సిసిలు రవీంధర్, విధ్యా సాగర్,సంతోష్, గంగారాం, ఎస్ఎన్ మేనేజర్లు మారుతి,రాణి సిబ్బంది పద్మ, సురేంధర్, అశోక్,యంఎస్ సభ్యులు,అన్ని గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

## పుట్ట ట్రస్టు ఆధ్వర్యంలో పౌష్టికాహారం

*రామగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త*



మండలంలోని సెంటీనరీకాలనీలోని రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పౌష్టికాహారంను పంపిణి చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో గత 40 రోజులుగా పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ ఉచితంగా అభ్యర్థులు పొందుతున్నారు. ఈ క్రమంలో ఈ వారికి పౌష్టికాహారంను పంపిణీ చేయాలని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో పౌష్టికాహారంను మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారధ, పన్నూరు సర్పంచ్ అల్లం పద్మ, టీబీజికెఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, తదితరులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### ఎంపీపీ తానపర్తి స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా విజయవంతంగా చేయాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావులు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేద వృద్ధులు కంటి సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు స్థోమతలేని వారి కోసం ప్రభుత్వమే ఉచితంగా పరీక్షలు చేసి మందులు అద్దాలను అందిస్తుందన్నారు. అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, వైద్యాధికారి నిస్సిక్రిస్టాయనా,ఎంపీఓ అనిల్ రెడ్డిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సెస్ డైరెక్టర్‌గా నామినేషన్ వేసిన బీఎస్పీ అభ్యర్థి సత్తయ్య


*కోనరావుపేట,ప్రభాతవార్త*




కోనరావుపేట మండలం సెస్ డైరెక్టర్ స్థానానికి బీఎస్పీ పార్టీ మద్దతు తెలుపుతున్న అభ్యర్థి వెంకట్రావుపేటకు చెందిన పల్లం సత్తయ్య నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బైక్ ర్యాలీగా వెళ్లి సిరిసిల్లలోని సెస్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులకు సేవ చేసేందుకు ఈ పోటీలో ఉంటున్నట్లు, రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి వెన్ను దన్నుగా నిలుస్తానని ఆయన అన్నారు. రైతులు, మండల ప్రజలు తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట బీఎస్పీ జిల్లా నాయకులు, మండలనాయకులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధి దాతల విరాళాల వెల్లువ

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి చెన్నవ కేశవ స్వామి ఆలయ అభివృద్ధి కొరకు విరాళాలు వెల్లువిరుస్తున్నాయి. దాతలు ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం చాలా సంతోషమని ఆలయ నిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మన భారతదేశంలో సనాతన హిందూ ధర్మం, నాలుగు పాదాల మీద నడవడం, విదేశీయులు కూడా మన ధర్మాన్ని ఆచరించడం, ప్రతి నిరుపేద ప్రజలు కూడా భక్తిని ఆచరించడం మన ధర్మం యొక్క విశిష్టత అర్థమవుతుందని అన్నారు. రెక్కడితే కానీ డొక్కా నిండని పేద ప్రజలు కూడా మన హిందూ ధర్మాన్ని కాపాడాలని తన వంతుగా దేవాలయాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని చిరు వ్యాపారైనటువంటి తాటికొండ పద్మ – సుధాకర్ నిత్యం సర్వపిండి చేస్తూ అమ్ముతూ మన ఆలయానికి రూ. 11,116, కట్కూరి ఆమని రెడ్డి – దేవేందర్ రెడ్డి (వాత్సల్య పిల్లల హస్పటల్) రూ. 10,116, చిదురాల భాగ్యమ్మ – ఆగయ్య (భాగ్యలక్ష్మి ఫర్టిలైజర్) 10,116 విరాళం అందించారు. వారికి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు.




## పారిశుధ్యంపై ప్రజలు దృష్టి సారించాలి

### -మున్సిపల్ కమీషనర్ నర్సింహ

*సుల్తానాబాద్, ప్రభాతవార్త :*



పారిశుధ్యంపై ప్రజలు దృష్ట సారించాలని మున్సిపల్ కమీషనర్ నర్సింహ మున్సిపల్ ప్రజలకు సూచించారు. మంగళవారం ఉదయం పలు వార్డులను ఆయా కౌన్సి లర్లతో కలిసి సందర్శించి మాట్లా డుతూ ఓపెన్ ప్లాట్లు, మెయిన్ రోడ్డులలో ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేస్తున్నారని వేయ వద్దని సూచిస్తూ, చెత్తను అక్కడి నుండి వెంటనే డంపింగ్ యార్డుకు తరలించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని, ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉంచడం ద్వారా దోమలు వ్యాపిస్తాయని స్వచ్ భారత్ కు ప్రతిఒక్కరు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్‌కుమార్, జవాన్లు రాజు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి-సేవా అధ్యక్షురాలు శ్రీదేవి

*రామగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ అవిర్భావ వేడుకలల్లో కార్మిక కుటుంబ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గోన్న విజయవంతం చేయాలని ఆర్జీ3,ఏపిఎల సేవా సమితి అధ్యక్షురాల్లు తన్నీరు శ్రీదేవి, ఎన్‌వికె. కళ్యాణిలు బుధవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల సేవా సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులతో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షురాల్లు తన్నీరు శ్రీదేవి, కళ్యాణిలు మాట్లాడుతూ డిసెంబర్ 23న అవిర్భావ వేడుకలను పురస్కరించుకొని స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే వేడుకల్లో కార్మిక కుటుంబ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గోనే విధంగా కృషి చేయాలని అన్నారు. అదే విధంగా ఈవేడుకల్లో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను చేప్పట్టాలన్నారు. అదే విధంగా పర్యావరణ హితంగా ఉండే వివిధ క్వార్టర్లను ఎంపిక చేసి బహుమతులివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం కావూరి మారుతి, సేవా సమితి సభ్యులు తదితరులున్నారు.

## రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులుగా మల్యాల రాకేష్

*మల్యాల, ప్రభాత వార్త:*

అఖిల భారత విద్యార్థి పరిషత్ 41వ రాష్ట్రం మహాసభలు జిల్లా కేంద్రమైన జగిత్యాలలో నిర్వహించుకున్న అనంతరం తెలంగాణ రాష్ట్ర కమిటి ఏర్పాటు చేయగా కరీంనగర్‌జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల రాకేష్ ను రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా నిరంతరం కృషి చేస్తానని రాకేష్ పేర్కొన్నారు.

# సెస్ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ

## - మొదటి రోజు మొత్తం 12 నామినేషన్‌లు

## - నామినేషన్‌లు దాఖలు చేసిన పార్టీల మద్దతు అభ్యర్థులు

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. సిరిసిల్ల పట్టణంలోని సెస్ ప్రధాన కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరించేందుకు అదికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజైన మంగళవారం మొత్తం 12 మంది నామినేషన్‌లు ఎన్నికల అధికారికి అందజేశారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. ఇప్పటికే సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి కెటిఆర్‌తో సమావేశమయ్యారు. పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాద్యత నేతలపై ఉందని వ్యతిరేకంగా పని చేస్తే పార్టీలోంచి తొలగిస్తామని మంత్రి హెచ్చరించారు. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థుల జాబితాను సోమవారం రాత్రి ప్రకటించారు. సిరిసిల్ల టౌన్ 1 నుంచి దిడ్డి రమాదేవి శ్రీనివాస్, సిరిసిల్ల టౌన్ 2 నుంచి దార్నం లక్ష్మినారాయణ, ముస్తాబాద్ నుంచి సందుపట్ల అంజిరెడ్డి, ఎల్లారెడ్డిపటే నుంచి వరుస కృష్ణహరి, వీర్నపల్లి నుంచి మాడుగుల మల్లేశంలను ఖరారు చేశారు. ఇంకా గంభిరావుపేట, తంగళపల్లి మండలాలకు అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదు. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు కూడ నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. చివరి రోజైన గురువారం భారీ సంఖ్యలో నామినేషన్‌లు దాఖలయ్యే అవకాశాలున్నాయి. సిరిసిల్ల టౌన్ 2 నుంచి బిజెపి బలపరుస్తున్న



రేగులపాటి సుభాష్‌రావు ఎన్నికల అధికారికి నామినేషన్ అందించారు. అలాగే గుర్రం రాజలింగం, నల్ల ప్రదీప్ కుమార్, తంగళపల్లి నుంచి కాంగ్రెస్ బలపరుస్తున్న జలగం ప్రవీణ్ కుమార్, రంగు అంజయ్య, విశ్వనాథుల రమేష్‌లు నామినేషన్‌లు వేశారు. ఇల్లంతకుంట మండలం నుంచి బిజెపి బలపరుస్తున్న అభ్యర్తి బెంద్రం తిరుపతి రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి మల్లుగారి రవీందర్‌రెడ్డిలు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఎల్లారెడ్డిపేట నుంచి నిరతి బాల్‌నర్సు, కోనరావుపేట నుంచి పల్లం సత్తయ్య, పల్లం సత్తయ్య, వేములవాడ టౌన్ 2 నుంచి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుంచి చొక్కాల రాము నామినేషన్‌లను తమ మద్దతుదారులతో కలిసి అందజేశారు. బోయినపల్లి నుంచి కట్కూరి అంజనేయులు నామినేషన్‌లు వేశారు.





# టబ్ రిపేర్ షెడ్, సాండ్ స్టోవింగ్ బంకర్‌ను ప్రారంభించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిలో టబ్ రిపేర్ షెడ్, సాండ్ స్టోవింగ్ బంకర్‌లను మంగళవారం జిఎం కల్వల నారాయణ పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభించారు. జిడికె 2వ గనిలో ఉత్పత్తి అయిన బొగ్గను వెలికితీతలో ముఖ్య భూమిక వహించే టబ్‌లను ఎప్పటికప్పుడు మరమ్మత్తుల విషయంలో ఆలస్యం జరగకుండా ఉండేందుకు టబ్ రిపేర్ షెడ్‌ను 5లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు తెలిపారు. జిడికె 2ఎ గని వద్ద ఉన్న పాత సాండ్ స్టోవింగ్ బంకర్‌ను సుమారు 20లక్షల రూపాయల వ్యయంతో ఆధునీకరించి ప్రారంభించినట్లు, దీని ద్వారా ఓసిపి 5 ఓబి కింద ఉన్నటువంటి గని గ్యాలరీలలో సాండ్ స్టోవింగ్ చేడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ప్రతినిధి డేఇడ్, ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, ఏరియా సేఫ్టీ అధికారి సత్యనారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, గ్రూప్ ఏజంట్ చంద్రశేఖర్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, సర్వే అధికారి



పి.ప్రభాకర్, మెనేజర్ రామస్వామి, ఫిట్ సెక్రటరీ నర్సయ్య, మల్లయ్య, డివైఎస్‌సి వసంత్ కుమార్, ఎస్ఈ ఇఅండ్ఎం దాసరి శ్రీనివాస్, పర్సనల్ మెనేజర్ సలీం, సీనియర్ పీవోలు బంగారు సారంగపాణి, వెంకటేశ్వర్లు, అల్లం ఓదెలు, లింగమూర్తి, సంక్షేమాధికారి గణేస్ ఉన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ముస్తాబాద్ మండలం రామలక్ష్మణపల్లె గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు గ్రామాన్ని జడ్పీ సీఈవో గౌతంరెడ్డి సందర్శించారు. సర్పంచ్ రవీందర్‌రెడ్డిని పలు అభివృద్ధి పనుల విషయాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. జరుగుతున్న పనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీర్ల రమాదేవి, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 11వ గనిని తనిఖీ చేసిన హాలేజ్ ఇన్‌స్పెక్షన్ టీం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హాలేజ్ సిస్టం రోప్ రవాణా రక్షణ అవగాహన పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇన్‌స్పెక్షన్ టీం సభ్యులు సిహెచ్.వెంకట రమణ, టి.రఘురాం మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో తనిఖీలు చేపట్టారు. గని ఏజంట్ కార్యాలయం వద్ద ప్లాన్‌లను పరిశీలించారు. తదనంతరం సర్ఫేస్ హాలర్‌తో మొదలు కొని గనిలోని హాలేజ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో గని ఏజంట సి.శ్రీనివాస్, మెనేజర్ ఎ.నెహ్రు, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, గని సేఫ్టీ అధికారి కె.సురేష్ కుమార్, గని వర్క్మెన్ ఇన్‌స్పెక్టర్, ఇతర అధికారులున్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న పాలము జిల్లా కలెక్టర్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మంగళవారం జార్ఖండ్ రాష్ట్రం పాలము జిల్లా కలెక్టర్ దొడ్డ ఆంజనేయులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన కలెక్టర్‌కు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట పిఆర్‌వో చంద్రశేఖర్, ఎస్ఐ తిరుపతి, ఆలయ ఇన్స్‌పెక్టర్ పవన్, అశోక్ ఉన్నారు.

# ఆర్జీ 2లో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

## - జిఎం ఎ.మనోహర్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఈ నెల 23న సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో 134వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిఎం ఎ.మనోహర్ అధికారులకు సూచించారు. మంగళవారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో ఆవిర్భావ వేడుకలకు తగిన ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లను అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎంఅబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ ఎ ర్రన్న, డిజిఎం స్టోర్స్ సృజన్ మెహ్రా, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినికి రూ. లక్ష ఆర్థిక సాయం

## - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా అందజేత

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన తీగల అక్షిత గౌడ్ అనే ఎంబీబీఎస్ విద్యార్థినికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం తన కార్యాలయంలో అక్షిత ఎంబీబీఎస్ సీటు ఉచితంగా సంపాధించినందుకు జిల్లా గౌడ్ సంక్షేమ సంఘం తరుపున చిధుగు గోవర్ధన్‌గౌడ్ రూ.లక్ష హాస్టల్ ఫీజ్ కోసం ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఉన్నతంగా చదువుకునేందుకు అన్ని ఆవకాశాలు ఇప్పటి తరం విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటే ఉన్నతస్థాయికి చేరుకుంటారని అన్నారు. కష్టపడి చదువుకోని తల్లిదండ్రులతో పాటు సమజానికి మంచి తీసుకవచ్చే బాధ్యత పిల్లల పై ఉందన్నారు. ఇక్కడ తండ్రి తీగల వెంకటేశ్,గౌడ సంఘం ప్రతినిధులు ఉన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎలిగేడు,ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలో అన్నారు. మంగళవారం జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో చిన్న వ్యాపారులకు చెక్కులను కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుదూ మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొట్టు శిక్షణ కల్పించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని మొదటి విడతగా 259 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం ద్వారా యూనిట్లను అందించామన్నారు. గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం 80 లక్షల గొర్రెల యూనిట్లను,48లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,వైస్ ఎంపీపీ మొగురము రమేష్, పెద్దపల్లి ఆర్డీవో వెంటక మాధవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ చుక్కారెడ్డి, సర్పంచ్ సంతోష్‌రావు, తహసీల్దార్ అబూకర్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పారదర్శకతో తుది ఓటరు జాబితను సిద్ధంచేయాలి

### - ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ సబ్యసాచీ ఘోష్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లా 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఓటరుగా చోటు కల్పింస్తూ పొరపాట్లకు ఆస్కారం లేని పారదర్శకమైన సమగ్ర తుది ఓటరు జాబితను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ సబ్యసాచీ ఘోష్ అన్నారు. మంగళవారం సమీకృత కార్యాలయంలో ఈఆర్ఓ,ఏ ఈఆర్ఓ నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ సబ్యసాచీ ఘోష్ మాట్లాడుతూ సిరిసిల్ల,వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన తుది ఓటరు జాబితాను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి,యువకుల ఓటరుగా తప్పక నమోదు ప్రకియాను పారదర్శకంగా జరగాలని తెలిపారు. అన్ని నియెజకవర్గలో చనిపోయిన వారిని ఓటరు జాబిత నుండి తోలగించాలని అన్నారు.ఎన్నికల విధులలో జిల్లా ఎన్నికల అదేశాలను తప్పకుండా పాటించాలని సూచించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ జిల్లాలలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో 298 లొకేషన్‌లలో 537 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి వారం గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ ప్రతినిదులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు నివేదించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 9నుండి 22 వరకు పబ్లికేషన్ అప్



ఇంట్రిగ్రెటడ్ డ్రాఫ్ట్ ఎలక్ట్రోరోల్ రోల్ 04 తేదిలలో స్పెషల్ క్యాంపేయిన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.డిసెంబర్ 26 అభ్యంతరాలను తొలగించి జనవరి 3వ తుది ముద్రణకు పంపి జనవరి 5 తుది జాబితాను అందించేలా ప్రణాళికను రుపోందించామని స్పష్టం చేశారు. జిల్లాలో 80 శాతం ఓటరు కార్డులను అదార్డ్ కార్డుతో అనుసంబధానం చేయడం జరిగింది అన్నారు.అన్ని చర్యలు జిల్లా యంత్రంగం తీసుకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి శ్రీనివాస్ రావు, పవన్ కుమార్, తహశీల్ధార్ రహమాన్ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- పట్టణంలోని చివరి కాలనీలకు సౌకర్యాలు కల్పిస్తాం
- బల్దియా కార్యాలయానికి 2 ఎకరాలు
- స్మశానవాటికలకు 15 ఎకరాలు కేటాయింపు - ఆటోనగర్‌కు 20 ఎకరాలు
- జిల్లా కేంద్రంలో పార్కింగ్ స్థలానికి 10 ఎకరాలు
- బల్దియా కార్యాలయ సిబ్బందికి రూ.5 లక్షల ఎల్వోసి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, బల్దియా చైర్‌పర్సన్ బోగ శ్రావణిప్రవీణ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** పట్టణ ప్రజల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, బల్దియా చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో బల్దియా చైర్‌పర్సన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణ బల్దియా చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీన్ మాట్లాడుతూ చివరి వార్డులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ ప్రజలు ప్రధాన సమస్య వుండేదని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ సారద్యంలో పట్టణ వార్డులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు.జిల్లా కేంద్రంలో రోజురోజుకు విస్తరిస్తున్న దృశ్య పలు అభివృద్ధి కార్యక్రమాలపై బల్దియా కౌన్సిల్లో తీర్మానం చేసి కలెక్టర్ పంపించారు. ఈ సందర్భంగా పలు బల్దియాలో ప్రవేశపెట్టిన తీర్మానాలు.నూతన పట్టణ బల్దియా కార్యాలయంకు 2 ఎకరాలు,స్మశానవాటికలకు బుడుగ జంగాల, గోత్రాల కులస్తులకు స్మశానవాటికకు 1 ఎకరాల స్థలం,క్రిస్టియన్‌లకు 4,హిందూ స్మశానవాటికకు 5,ముస్లింలకు 4 ఎకరాలు,మొత్తం 15 ఎకరాలు కేటాయించాలని తీర్మానం ప్రవేశపెట్టారు.అలాగే ఆటో నగర్‌కు 20 ఎకరాలు,జిల్లా కేంద్రంలో





పార్కింగ్ స్థలానికి 10 ఎకరాలు కేటాయించాలని బల్దియా సాధారణ సర్వసభ్య సమావేశంలో తీర్మానాలను బల్దియా కార్యాలయంలో కౌన్సిల్ తీర్మానం ప్రవేశపెట్టారు. జగిత్యాల విస్తీర్ణంలో 48 వార్డుల్లో ఎక్కడికి అక్కడ చెత్త సేకరణకు 67 వాహనాలు ఏర్పాటు చేసి స్వేచ్ఛ జగిత్యాలకు కృషి చేస్తున్నామని, మార్కెట్లు, రోడ్డు, పార్కులు, టౌన్‌హాల్, డ్రైనేజీలు, బతుకమ్మ గట్లు, సెంట్రల్ లైట్స్ ఏర్పాట్లు చేసి మెరుగుపరచామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధి గతంలో మెరుగ్గా అభివృద్ధి చేసుకున్నామని,జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేశామని త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. స్వామి వివేకానంద మినీ స్టేడియంలో పలు అబివృద్ధి పనులు చేశామన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణం చేపట్టడంతో పాటు నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ కెసిఆర్ కాలనీ డ్రైనేజి,సెప్టిక్ ట్యాంక్లు,కరెంట్,నీటి సదుపాయాల నిమిత్తం,మంత్రి ప్రశాంత్‌రెడ్డి రూ.25 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.బల్దియా కార్యాలయంలో కంప్యూటర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కె.సంతోష్ భార్య బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా బల్దియా చైర్‌పర్సన్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆర్థిక పరిస్థితి బాగా లేనందున రూ.5 లక్షల ఆర్థిక సాయం కింద ఎల్వోసి మంజూరి చేయుటకు కృషి చేస్తానన్నారు.అలాగే స్వంతంగా రూ.50 వేలు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేకు బల్దియా చైర్‌పర్సన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,ఇంచార్జి కమిషనర్ రాజేశ్వర్, అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మడక నుండి గుంపుల వరకు 16 కోట్ల డబుల్ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి కొప్పుల

### - రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లిలో మడక గ్రామం నుండి గుంపుల గ్రామం వరకు సిఆర్ఐయఫ్ నిధులు 16 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు మంజూరి కాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పనులకు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ మాట్లాడుతూ.... మండలంలోని లింకు రోడ్లు అన్ని పూర్తి అయ్యాయని, ఒక్క మండల కేంద్రమైన ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రంకు డబుల్ రోడ్డు కాలేదని, ఆ డబుల్ రోడ్డు మంజూరు కొరకు సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళామని ఆ డబుల్ రోడ్డు ఈ మధ్యనే మంజూరు అవుతుందని వారన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల కొరకై అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని, జిల్లా కేంద్రాల నుండి ప్రతి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించడమే గాక లింక్ రోడ్డులను సైతం డబుల్ రోడ్లుగా విస్తరిస్తున్నామని, గ్రామాల్లో అంతర్గత రహదారులు సైతం పెద్ద మొత్తంలో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అయిన షాదీముబారక్, రైతుబంధు, రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ లు నిరాటంకముగా అందిస్తున్నామని అన్నారు. ఈ నిధుల మంజూరికై పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఎనలేని కృషి చేశారని, వారి సేవలను కొనియాడారు. వ్యవసాయానికి సాగునీరు లేక నానా ఇబ్బందులు పడుతున్న రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రంలో ఉన్న చిన్న ప్రాజెక్టులు కలిపి మొత్తం 23 భారీ ప్రాజెక్టులు కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం వెనుకాడకుండా ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఏ మూల చూసిన పచ్చని పైర్లతో ఉంటున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం, దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, రైతులకు అన్ని రంగాలలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు భీమా మొదలగునవి అందిస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు. మడక నుండి గుంపుల వరకు డబుల్ రోడ్డు గురించి ఎవరో ఏవో రాజకీయం చేస్తున్నారని, వారి గురించిమనం పట్టించుకోవసరం లేదని ఏది చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి నే చేయాలి లేకపోతే సిఎం కేసీఆర్ నే చేయాలి ఇంకా ఎవరో ఏవో చేస్తారని నమ్మవద్దని దీనిని ప్రజలు గమనించి రానున్న రోజుల్లో మీరంతా సిఎం కేసీఆర్ వెంటే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపిపి కూనారపు రేణుక దేవి, తహశీల్దార్ కె. రమేష్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, పోత్కపల్లి ఎంపిటిసి రెడ్డి స్వరూప - శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సందుపట్ల అంజిరెడ్డికే బీఆర్ఎస్ మద్దతు

**- గెలుపుతో ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలి : ఎంపీపీ**

**- గెలుపు నల్లేరుపై నడకే : కేజీఆర్**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికలలో ముస్తాబాద్ డైరెక్టర్గా బీఆర్ఎస్ పార్టీ మద్దతు అభ్యర్థిగా సందుపట్ల అంజిరెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేయడంతో పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ జనగామ శరత్రావు మాట్లాడుతూ మన మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై నమ్మకమున్న మంత్రి కేటిఆర్ అంజిరెడ్డికి మద్దతు తెలిపి గెలిపిస్తారని నిన్నటి సమావేశంలో అన్నందున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలుపుతోనే ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలని అన్నారు. మునుగోడులోనే ముస్తాబాద్ కార్యకర్తలం కష్టపడి గెలిపించుకున్నాం మన ముస్తాబాద్లో గెలుపించుకోలేమా అని పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపారు. అనంతరం మాట్లాడిన రైతుబంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్రావు మాట్లాడుతూ రైతులకు మన ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభనయర్థి గెలుపు నల్లేరుపై నడకే అని అన్నారు. వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి మన అభ్యర్థిని మెజారిటీతో గెలిపించుకోవడానికి ప్రతీఒక్కరూ కృషిచేయాలన్నారు. మంత్రి కేటిఆర్ను కలిసిన సందర్భంలో పార్టీకి వెన్నుపోటు పరిచే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారని కేజీఆర్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. సమిష్టిగా పోరాడి విజయం సాధిద్దాం అని అన్నారు. అభ్యర్థి సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ తన పేరు ఖరారు చేసిన మంత్రి కేటిఆర్కు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు అండగా నిలబడి గెలుపుకు కృషిచేయాలని అందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచ్ గాండ్ల సుమతి, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, మాజీ సెస్ డైరెక్టర్లు విజయరామారావు, కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీటీసీ యాదగిరిగౌడ్, పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు

## ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యుజే(హెచ్-143) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సారధి అల్లం నారాయణ జన్మదిన వేడుకలను వేములవాడ జర్నలిస్టులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసంనిరంతరం కృషిచేస్తున్న అల్లం నారాయణ సేవలను కొనియాడారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఎనలేని సేవలను అందిస్తున్నామన్నారు. కోవిడ్ బారిన పడిన జర్నలిస్టులకు, వివిధ కారణాలచేత మృత్యువాతకు గురైన జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యంతో జర్నలిస్టు వృత్తికి దూరమైన విలేకరులకు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలపాలైన జర్నలిస్టులకు సుమారు 10 కోట్ల రూపాయల నిధిని కేటాయించిన ఘనత అల్లం నారాయణకు దక్కిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో భారతదేశానికే ఆదర్శంగా తెలంగాణ మీడియా అకాడమీని అల్లం నారాయణ నిలపడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల పక్షపాతిగా నిలుస్తూ సుమారు 60 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాషా తాహెర్, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, అబ్బగోని రవీందర్, జితేందర్, ప్రవీణ్, సందీప్, ప్రదీప్, రజనీకాంత్, ప్రశాంత్లతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ మద్దతు ఎవరికి...

**- పార్టీ సీనియర్లపై గుర్రుగా ఉన్న యువ నాయకులు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని సెస్ ఎన్నికల కోలాహలం మొదలవగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మద్దతుతో ఆయా పార్టీల అభ్యర్థులు ఖరారు కాగా బీజేపీ పార్టీ బలపరిచే అభ్యర్థి విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. మొత్తం తొమ్మిది మంది అధిష్టానానికి పోటీ చేస్తామని అభ్యర్థనలు పెట్టుకోగా అందులో ఇద్దరు పార్టీ సీనియర్ నాయకులు ఉండడంతో యువ నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మండలంలో ఈ మధ్య కాలంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా ముందుకు తీసుకెళ్లడంలో యువ నాయకత్వం ముందుందని ఆ కార్యక్రమాల్లో భాగంగా వారిపై కేసులు అయినా సీనియర్ నాయకులు పట్టించుకోలేదని ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తామని ముందుకు వస్తున్నారని గతంలో పార్టీకి వారు చేసిన సేవలు ఎనలేనివేనని అయినను ప్రస్తుతం గడ్డు పరిస్థితుల్లో కష్టపడి పార్టీకి పనిచేస్తున్న వారికి టికెట్ కేటాయిస్తే బాగుండునని ఆ పార్టీలోనే బహిరంగంగా కార్యకర్తలు మాట్లాడుకోవడం చర్చనీయాంశం కాగా పార్టీ ఎవరికి మద్దతు తెలిపిన ఏ అభ్యర్థిని ఖరారు చేసినా కష్టపడి వారి గెలుపుకు కృషిచేస్తామని ఈ తారతమ్యాలన్ని అభ్యర్థి ఖరారు అయ్యే వరకేనని ఆ తర్వాత పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపును ఎవరూ ఆపలేరని ప్రస్తుతం మండలంలో బీజేపీ హవా నడుస్తుందని మాత్రం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కొందరు చెప్పుకొస్తున్నారు.

## ఆర్టీసీ కండక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన డిపో మేనేజర్



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మరణించిన కండక్టర్ ఎవిఎల్ నారాయణ కుటుంబాన్ని మంగళవారం వేములవాడ డిపో మేనేజర్ ఎస్.భీమ్రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన కుటుంబానికి టీం వేములవాడ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. డిపోలోని ఉద్యోగులందరూ ఎవిఎల్ నారాయణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి జమచేసిన 52 వేల రూపాయల నగదును నారాయణ భార్య, కూతురుకు అందించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ బి.చంద్రమౌళి, సిఆర్సి శ్రీనివాస్ యాదవ్, బ్యాకప్ సిస్టం సూపర్వైజర్ సిహెచ్. ప్రభాకర్, బి.నరేందర్, రాజు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూలో రాణిస్తున్న శ్రీనిత్య




**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న బండి శ్రీనిత్య హైదరాబాద్లో జరిగిన నేషనల్ కుంగ్ఫూ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి సాధించి ఓరల్ కప్ను గెలుపొందారు. కుంగ్ ఫూ మాస్టర్ దివ్య ఆధ్వర్యంలో అద్భుత ఫలితాలను సాధిస్తున్న బండి శ్రీనిత్యను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బండి శ్రీనిత్య కుంగ్ ఫూలో రాణించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, సాహితి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడికి అభినందనలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ను మంగళవారం చందుర్తి మండల గౌడ సంఘం నాయకులు ఏగోలపు శ్రీనివాస్గౌడ్, సంపునూరి మల్లేశంగౌడ్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల గీతా కార్మికుల సమస్యలను జిల్లా గౌడ సంఘం అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లారు.

## సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**వేములవాడ, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో మండలాలవారీగా సెస్ ఎన్నికల అభ్యర్థుల ఖరారుకై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పెంచినటువంటి పెట్రోల్, డీజిల్, గ్యాస్, బస్ ఛార్జీల ధరల వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని అది ప్రజలకు వివరించాలన్నారు. సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియామకమైన ఆది శ్రీనివాస్ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు పులి సత్యంగౌడ్, ఎగోలపు శ్రీనివాస్గౌడ్, గొట్టె ప్రభాకర్, శంకర్రెడ్డి, దేవస్వామి తదితరులు సన్మానించారు.

## టిఆర్ఎస్ సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా పొన్నాల

**చందుర్తి, ప్రభాతవార్త :**
టిఆర్ఎస్ పార్టీ చందుర్తి సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా రుద్రంగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస్రావును ప్రకటించారు. గత మూడు రోజుల నుండి మండల స్థాయి కార్యకర్తలు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే రమేష్బాబు సమీక్ష సమావేశం నిర్వహించి ఎట్టకేలకు పొన్నాల శ్రీనివాస్రావును టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంగళవారం రాత్రి ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి అల్లాడి రమేష్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్, బిజెపి ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు.

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీబద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# సమాజ అభివృద్ధికి విద్యార్థుల ప్రగతి కొలమానం

**- ఎక్లాస్‌పూర్ ఉన్నత పాఠశాలకు లక్షరూపాయల సమాగ్రి అందజేత**

**- జిల్లా విద్యాధికారి మాధవి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



సమాజఅభివృద్ధికి విద్యార్థుల ప్రగతిని కొలమానంగా చూడాలని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసు కుంటున్నామని జిల్లా విద్యా ధికారి మాధవి అన్నారు. మంగళవారం మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోషియేషన్ (మాటా) యుఎస్ఏ సంస్థ ప్రతినిధి డాక్టర్ దొమ్మాట రవి ఆధ్వర్యంలో లక్షరూపాయల విలువైన సామాగ్రిని సేకరించగా వాటిని డిఇవో మాధవి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సహాయసహాకారాలు అందించే స్వచ్ఛంధ సంస్థలు మరిన్ని ముందుకు రావాలని ఈ సందర్బంగా ఆమె మాటా సంస్థను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువులతో పాటు ఆటలు, యోగా ఇతర కో కర్రికులం ఆక్టివిటీస్ పైన కూడ దృష్టి సారించా లన్నారు. ఈ సందర్బంగా మాటా సంస్థ ప్రతినిధి దోమ్మాట రవిని ఆమె అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్‌రావు, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిపి కొండ శంకర్, హెచ్ఎం కొమురయ్య, ఉపాధ్యాయులు కర్రు సురేశ్, సుజాత, కుమార్, శ్రీకాంత్, కుమారస్వామి, శ్రీనివాస్, జ్యోష్ణ, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రూమ్ టు రీడ్ గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**- డిఇవో మాధవి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



విద్యార్థులు రూమ్ టు రీడ్ గ్రందాలయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. మంగళవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో అక్షర జ్ఞానం విద్యార్థులు కలుగజేయటానికి ఏర్పాటు చేసిన రూం టు రీడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ వ్ర్యలో ఏర్పాటు చేసిన గ్రందాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బోయింగ్ సౌజన్యంతో 1నుండి 5వ తరగతి వరకు ఏర్పాటు చేసిన రూమ్ టు రీడ్ పాఠశాల గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయుడు ఒడ్నాల సహేందర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సంపత్‌రావు, లైబ్రరీ కోచ్ పెద్దపల్లి ప్రవీణ్‌కుమార్, రామచంద్రం, పద్మశ్రీ, లైబ్రరీ పాయింట్ టీచర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెట్లను, ఇనుప స్తంభాలను తొలిగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**- రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తే సహించేది లేదు**

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మున్సిపల్ పాలకవర్గానికి ప్రజలు సహకరించాలని రోడ్డును ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన సహించేది లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఉదయం జమ్మికుంట గాంధీ చౌక్ నుండి వీణవంక రోడ్డు కొండూరు కాంప్లెక్స్‌లో రోడ్లపై ఇష్టారీతిన పాతినటువంటి బోర్డులను అలాగే రోడ్లపై నిరుపయోగంగా ఉన్న టెలిఫోన్ స్తంభాలను,రోడ్లపై ఉన్న చెట్లను ఆయన మున్సిపల్ సిబ్బందితో తీసివేయించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... దినదినం అభివృద్ధి చెందుతున్న జమ్మికుంట పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చేస్తున్న మా ప్రయత్నానికి పట్టణ ప్రజలు, వ్యాపారులు సహయ సహకారాలు ఉండాలని, రోడ్లను ఆక్రమించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయవద్దని, రోడ్లపైకి వచ్చి కట్టడాలు చేయవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. అనంతరం కొండూరు కాంప్లెక్స్‌లో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నల్లను చూసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నీరు వృథా పోకుండా చూసుకోవాలని మీకు నీరు అవసరం లేకపోతే నల్లాకు బిరడ బిగించుకోవాలని ఇంటి యజమానులకు ఈ సందర్భంగా తెలిపారు. ఎవరైనా నీటిని వృథాగా పోనిస్తే వారికి నల్ల కనెక్షన్ తీసివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బోళ్ళ సదానందం, పలువురు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జాగృతి అధ్యక్షుడు పోలు రాము ఆర్థిక సాయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండల కేంద్రానికి చెందిన మాతంగి నాగరాజు ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ జాగృతి నియోజకవర్గ అధ్యక్షులు పోలు రాము బాధిత కుటుంబానికి మంగళవారం పరామర్శించారు. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మరణం బాధాకరమన్నారు. అనంతరం తన వంతు సాయంగా రూ. 5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు.

## జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి, కరీంనగర్ ఆదేశములు మేరకు తెలంగాణ గణిత ఫోరం కరీంనగర్ జిల్లా విభాగం వారి సూచనల మేరకు మంగళవారం జమ్మికుంట, ఇల్లందకుంట, మండలాలలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 10 తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలురు జమ్మికుంటలో నిర్వహించారు. ఈ పోటీకి తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల నుండి 40 మందికి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలకు ఎంపికైనా విద్యార్థిని, విద్యార్థుల పేర్లు ప్రకటించారు. తెలుగు మీడియం నుండి ఎస్. దీపిక (జడ్‌పిహెచ్ఎస్ బాలురు జమ్మికుంట), పి. స్వాతి (జడ్‌పిటిహెచ్ఎస్ బాలురు, జమ్మికుంట) టి. సురేష్ (జడ్‌పిటిహెచ్ఎస్ కోరపల్లి) ఇంగ్లీష్ మీడియం నుండి ఎస్. అమూల్య (కెజిబివి జమ్మికుంట), ఎ. సాహితి (జడ్‌పిహెచ్ఎస్ బాలికలు, జమ్మికుంట) జె.గౌతమి (జడ్‌పిటిహెచ్ఎస్ కొత్తపల్లి)లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, టిఎంఎఫ్ మండల శాఖ బాధ్యులు బాదం సురేష్ బాబు, నల్లగొండ సదానందం, అడిగొప్పుల సదయ్య, ఎం. సునీత, గంగ, వివిధ పాఠశాలల గణితోపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల విధ్యాధికారి శ్రీనివాస్ ప్రశంస పత్రాలను అందజేశారు.

## పాఠశాలకు ఆట వస్తువులను అందజేసిన పూర్వ విద్యార్థులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995 - 1996 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఇటీవల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి హామీ ఇవ్వగా మంగళవారం ఆట వస్తువులను మండల విద్యాశాఖధికారి వి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందంకు పూర్వ విద్యార్థులు, ఉప సర్పంచ్ భాను చందర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, తాటిపాములు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకతతో ఇంటి నెంబర్ కేటాయింపు

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో 3వ విడత డబుల్ బ్రెడ్‌రూం ఇంటి నెంబర్ పారదర్శకతతో కేటాయించడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి నెంబర్‌ల కేటాయింపులను కంప్యూటర్ ల్యాబింగ్ ద్వారా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంబించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేదవాడి ఇంటి కళను నిజం చేసేలా ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బ్రెడ్‌రూం ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలను గుర్తించి ఇండ్లను ఎంపిక చేసి ఇంటి నెంబర్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.మిగిలిన వారిందరికి త్వరలోనే ఇంటి నెంబర్ ప్రకియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,నాయకులు జిందం చక్రపాణి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో కొనసాగుతున్న తొలిపొద్దు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని బాలయ్యపల్లి గ్రామంలో మంగళవారం జన సేవకుడు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తొలిపొద్దు పర్యటన కొనసాగింది. కోడి కూడా కూయక ముందే ఆయన గ్రామానికి చేరుకుని ప్రజలను మేలుకొల్పుతూ వాడ వాడలా కాలినడకన విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి పరామర్శించి సానుభూతి తెలిపారు.

# ఏజెన్సీ అభ్యర్థులకు శారీరక దేహదారుఢ్య పరీక్షలు పూర్తి

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మంగళవారం ఏజెన్సీ ఏరియాకు సంబంధించిన అభ్యర్థులకు ప్రత్యేకంగా శారీరక దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఏజెన్సీ అభ్యర్థులకు ఎత్తు విషయంలో ప్రత్యేక కొలతలు ఉన్నందున మంగళవారం ఉమ్మడి జిల్లాలోని వెయ్యి మంది అభ్యర్థులను ప్రత్యేకంగా దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మంగళవారం 999 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 700 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరై 374 మంది అభ్యర్థులు చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. ముఖ్యంగా ఏజెన్సీ అభ్యర్థులలో ఎక్కువ మంది పాత ఏజెన్సీ సర్టిఫికెట్లను కలిగి ఉండి, కొందరు నాన్ ఏజెన్సీ అభ్యర్థులు ఏజెన్సీ ఏరియా అని తప్పుగా ఆన్‌లైన్ ఎన్రోల్ చేసి జీఓ నెంబర్ 24 ప్రకారం ఏజెన్సీ సర్టిఫికెట్లు లేనటువంటి అభ్యర్థులు అందరూ మొత్తం 202 అభ్యర్థులకు ఈనెల 17,19 తేదీలలో తిరిగి అవకాశాన్ని కల్పించాలని పోలీసు నియామక మండలికి అభ్య ర్థునను అంద జేశారు. ఇందులో ఏజెన్సీ ఏరియాను కలిగి ఉన్న అభ్యర్థులు అందరూ ఈనెల 17వ తేదీన వరకు ఏజెన్సీ సర్టిఫికెట్ తీసుకొని రావాలని, జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి వారికి పోలీసు నియామక మండలి ద్వారా తిరిగి అడ్మిట్ కార్డు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అధికారులు అడిషనల్ ఎస్పీ సి. సమైజాన్‌రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వర్‌రావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, జీవన్‌రెడ్డి, పోలీసు కార్యాలయం ఏఓ యూనుస్ అలీ, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

## రోడ్డు విస్తరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ సముదాయానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం రోజు అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో, ఎంఆర్‌వో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజాన్ని రక్షించుకోవడమే బీవీఎఫ్ లక్ష్యం

**-బీవీఎఫ్ స్టేట్ కన్వీనర్ ఈసంపల్లి రాకేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనలకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బహుజన వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ రాకేష్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్, జిల్లా ఇన్‌చార్జి రత్నపురం రమేశ్, జంగు బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన బీవీఎఫ్ సమావేశంలో బీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాకేష్ మాట్లాడారు. బహుజనులు అన్ని రంగాల్లో ముందుండేలా ఐక్యమత్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం బీవీఎఫ్ ఆదిలాబాద్ రూరల్, మావల, జైనథ్ మండలాల కన్వీనర్లుగా కపిల్, ఆదర్శ్, నరేష్, సునీల్, సుశీల్, కార్తీక్, రాజ్‌కుమార్‌లను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆదిలాబ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ దుబ్బాక రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, జైనథ్ మండల ప్రెసిడెంట్ పొచ్చన్న, భీంపూర్ మండల ప్రెసిడెంట్ ఛత్రపతి, నాయకులు మిలింద్ కుమార్, రోడ్డ గంగాధర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన బుక లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బలరాంతో పాటు కొప్పుల గంగారెడ్డి, రాఘవులు, సురేష్, బుక రాములు, లింగన్న, విరేష్, కిషోర్ పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించిన జిల్లా పాలనాధికారి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

బాసర ట్రిపుల్ ఐటీని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ముషారఫ్



పారూఖీ అలీ యూనివర్సిటి అధికారులు వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యార్థులకు అందజేస్తున్న మెస్‌పైన చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యార్థులకు ఏవిధమైన ఆహారం అందించాలి, మెస్‌లో పాటించాల్సిన పరిశుభ్రతపైన చర్చించిన అనంతరం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోని నూతన మెస్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలో గల ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. భైంసా పట్టణంలో జరుగుతున్న డబుల్‌బెడ్‌రూమ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వార్డు నెంబర్ 6 నందు పరిశీలన చేయడం జరిగింది. డబుల్‌బెడ్‌రూమ్ దరఖాస్తులు మొత్తం 6805 వచ్చినవని, దానికిగాను 9 పరిశీలన బృంధాలు ఇంటింటికి పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి అర్హులైన లబ్ధిదారులను గుర్తించుటకు ఆదేశించారు. లబ్ధిదారులు అందరూ తమ సంబంధిత ధృవపత్రాలతో ఇంటి వద్ద ఉండి సంబంధిత అధికారులకు సహకరించాలని కోరారు. ఇందులో భైంసా ఆర్డీవో, తహసిల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ సురేందర్ యాదవ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదేశాల మేరకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ రమణగౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, వార్డు సభ్యులు తుకారాం, షాకీర్ పాల్గొన్నారు.

## గిరిజన హస్తకళ ప్రదర్శన

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఆదివాసీ హస్తకళలను బాహ్య ప్రపంచానికి తెలిసేలా ఈనెల 20వ తేదీన గిరి హస్తకళ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేళాను కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్‌సీ భవన్‌లో ఐటీడీఏ గిరిజన మార్కెటింగ్ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో గిరిజన హస్తకళల మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గిరి హస్తకళ రూపాలను బయట ప్రపంచానికి తెలియజేయడమే మేళా ప్రధాన ఉద్దేశమన్నార. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన హస్త కళాకారులను వారు తయారు చేసిన హస్తకళ సామాగ్రితో మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఐటీడీఏ జేడీఎం నాగభూషణంను సంప్రదించాలని కోరారు.

## కుంటాల జలపాతాన్ని సందర్శించిన ఫ్రాన్స్ బృందం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కుంటాల జలపాతాన్ని ఫ్రాన్స్ బృందం మంగళ వారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కుంటల జలపాతాన్ని చూడడం ఇదే మొదటిసారి అని తెలిపారు. అంతేకాకుండా కుంటాల జలపాతం ఎంతో ఆహ్లాదకరంగా ఆనందకరంగా బాగుందని చెప్పారు. కుంటాల జలపాతం పర్యటకులను ఎంతగానో ఆకర్షిస్తుందని తెలిపారు. అనంతరం ఫ్రాన్స్ దేశస్తులను మాజీ సర్పంచ్ నారాయణ కలిసి కుంటాల జలపాతం యొక్క పురాతన వివరాలను తెలియజేశారు.

## విద్యుత్ సమస్యలపై వినతి పత్రం అందజేత

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ సురేందర్ యాదవ్ పాల్గొని పలు సమస్యలపై చర్చించారు. ఇందులో స్థానిక 5,14,15 వార్డు సాయినగర్, బుడగ జంగం సంఘం, ఎస్సీ కాలనీలోని విద్యుత్ సమస్యలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీఆర్‌ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య, టెక్నికల్ అధికారి అశోక్ పాల్గొన్నారు.

## దొంగలు అరెస్ట్

**-సొత్తును రికవరీ చేసిన పోలీసులు**

నస్పూర్, ప్రభాతవార్త:

శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే8 కాలనీలో సోమవారం జరిగిన దొంగతనంలో పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి, దొంగలించిన సొత్తును రికవరీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై మానస మాట్లాడుతూ నిందితులు జల్సాలకు అలవాటు పడి, తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# పొనకల్ గ్రామ పంచాయితీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**జన్నారం, ప్రభాతవార్త :**

జన్నారం మండలం పొనకల్ గ్రామ పంచాయితీని మంచిర్యాల జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. శానిటేషన్ పనులకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించి సిబ్బందికి సలహాలను సూచనలను ఇచ్చారు. అక్కడి నుండి మన ఊరు మన బడిలో భాగంగా పొనకల్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో ముచ్చటించి బాగా కష్టపడి చదివితే మంచి విద్యా వంతులు అవుతారని, జీవితంలో మంచి ఉన్నత స్థితిలో ఉండవచ్చని సూచించారు. అనంతరం ఎంపిడీవో కార్యాలయంలో మండల అధికారులతో రివ్యూ సమావేశం జరిపి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంఈఓ విజయ్‌కుమార్, ఎంపీవో రమేష్, ఏపీవో బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బిజెపి కార్యవర్గ సమావేశం



**బెల్లంపల్లి, ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీ బెల్లంపల్లి మండల కార్యవర్గ సమావేశం మంగళవారం రోజున బెల్లంపల్లి మండలంలోని చాకపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి మండల అధ్యక్షులు గజెల్లి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని మండల సమస్యల పై మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయితీలో గల ప్రసిద్ధి చెందిన బుగ్గ రాజరాజేశ్వర ఆలయానికి సరియైన రహదారి నిర్వహించలేదని, బెల్లంపల్లి మండలంలో ప్రభుత్వ భూములు అధికార పార్టీ నాయకులు ఆక్రమణకు గురి అవుతున్నయన్నాని, మండలంలోని గ్రామపంచాయితీలను కలిపే రోడ్లు సరిగ్గాలేవని, అదేవిధంగా మండలంలోని అధికార పార్టీ నాయకులకు కాకుండా అర్హులైన వారందరికి దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని, ప్రతి గ్రామ పంచాయితీలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని, మండలంలోని ఏజేన్సీ గ్రామమైన చాకపల్లి గ్రామపంచాయితీని ఐటిడిఏ ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించి రైతులకు 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలని, అదేవిధంగా మండలంలోని అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని లేని యెడల భారతీయ జనతాపార్టీ తరుపున రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రజిని, బెల్లంపల్లి అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్, శక్తి కేంద్రం ఇంఛార్జీలు స్వామి, నగేష్, గంగారాం, లక్ష్మణ్, రాములు, నాయకులు మల్లేష్ రఘు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్పీ గనిపై రక్షణ అవగహన సదస్సు

**నస్పూర్, ప్రభాతవార్త:**



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3, 3ఏ గని పై మంగళవారం నాడు రక్షణ పై జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాన్ ఆనంద్, జియం(సేఫ్టి), బెల్లంపల్లి రీజియన్, పాల్గొని అమలుపరుచు వారు, పర్యవేక్షణ చేయువారు (రోల్ ఆఫ్ ఇంప్లిమెంటర్ అండ్ మానిటర్) అనే అంశం పై అవగహన కల్పిస్తూ, రక్షణ యొక్క ప్రాముఖ్యతను, జీరో ప్రమాదాలు అనే లక్ష్యంతో సింగరేణి కంపెనీ ముందుకు వెళ్తుందన్నారు. సూపర్‌వైజర్, టెక్నీషియన్స్‌ల పాత్ర, రక్షణ పెంపొందుటలో చాలా కీలకమైన పూర్తి బాధ్యత అని తెలియజేశారు. దీని కోసం చేపట్టిన రక్షణ పద్ధతులు, విధానాలు అన్ని తప్పకుండా అమలు చేయవలిసిన భాద్యత ఇంప్లిమెంటార్, మానిటర్‌లది ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్పీ ఏజెంట్ గోపాల్‌సింగ్, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కే.సురేందర్‌రెడ్డి, ఏరియా రక్షణాధికారి జి.మల్లేష్, గని ఇంఛార్జి మేనేజర్ ఇ.మహేందర్, జి.చంద్ర, ప్రేమ్‌కుమార్, అరుణ్ కుమార్, యు.సాయి శ్రావణ్, ఎం.మల్లికార్జున్, పి.శ్రీనివాస్, టిబిజికెఎస్ సంఘం నాయకులు ఎస్సార్పీ3 పిట్ సెక్రటరీ రిక్కల గోపాల్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి చికిత్స శిభిరాన్ని ప్రారంభించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రావు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త:**



మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్స శిభిరాన్ని వెరబెల్లి రఘునాథ్‌రావు ప్రారభించారు. ఈ శిభిరానికి భారీ స్పందన రాగా ఉదయం తొమ్మిది గంటల నుండే ప్రజలు చికిత్స కోసం బారులు తీరారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రావు మాట్లాడుతూ లక్సెట్టిపేట, దండేపల్లి , హాజీపూర్ మండలాలలో ఉన్న కంటి చికిత్సకోసం అవసరమయిన ప్రజల సౌకర్యార్థం ఉచిత చికిత్స శిభిరాన్ని ఇక్కడే ఏర్పాటు చేశామని స్పందన అనూహ్యాంగా వచ్చిందని అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతీ ఒక్కరిని వైద్యులు పరీక్షించి వారికి అవసరమైన ఐ డ్రాప్స్, కంటి అద్దాలు మందులు ఇక్కడ అందిస్తారు. ఎవరికైనా శస్త్ర చికిత్స అవసతరం అయితే డాక్టర్‌లు సూచించిన తేదీలలో మళ్ళీ ఇక్కడకు వస్తే తామే దగ్గరుండి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్ చేయించి, మందులు పంపిణీ చేస్తామని అన్నారు.

## రహదారి నిర్మాణ పనులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్కెట్ నుండి ప్రధాన రహదారితో పాటు మంచిర్యాల వెళ్లే రహదారికి అనుసంధానం చేసే రహదారి నిర్మాణ పనుల సంబంధిత ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజన అన్నారు. మంగళవారం రహదారి నిర్మాణం ప్రాంతాలను రోడ్లు భవనాల శాఖ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి బయట ప్రాంతాలకు వెళ్లే జిల్లా వాసులకు నాణ్యమైన రహదారులు నిర్మించి సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు జిల్లా కేంద్రం నుండి మంచిర్యాల వెళ్లే రహదారి అనుసంధానం, వంతెన నిర్మాణం ఇతరాత్ర పనులకు సంబం ధించిన ప్రతిపాదనలతో పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయండి

**-సీపీఐ బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి డీ.ఆర్ శ్రీధర్.**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద 18వ తేదీన నిర్వహించే సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ జనరల్ బాడి సమావేశం విజమవంతం చేయాలని డి.ఆర్ శ్రీధర్, సిపిఐ బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంపల్లి సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామగుడు లక్ష్మణ్, బెల్లంపల్లి నియోజకవర్గ రేగుంట చంద్రశేఖర్, తదితరులు పాల్గొంటున్నారు. బెల్లంపల్లి పట్టణ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులతో పాటు ప్రజా సంఘాల బాధ్యులు పార్టీ సానుభూతిపరులు విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, వెల్తురు శంకర్, బొంత లక్ష్మీనారాయణ, పోతులింగయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన కళ్యాణ్ దాస్ కుమార్తె సహస్ర, కుమారుడు మహావీర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని వారి చికిత్స నిమిత్తం వారి పిల్లల ఇరువురికి 6లక్షల రూపాయాల ఎల్.ఓ.సి మంజూరు చేయించి, వారి కుటుంబ సభ్యులకు అందజేసిన బెల్లంపల్లి శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు ఎలిగేటి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో 51 మందికి పరీక్షలు నిర్వహించగా 25 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని వారు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షులు పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపికలో వైస్ చైర్మన్ ఎక్కడ ?

**- ముందు వరుసలో కుర్చీ లేకపోవడంతో... అలిగి వెళ్లిన వైస్ చైర్మన్**

సిరిసిల్ల, ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ ఆఫీసులో మంగళవారం రోజు మూడవ విడత డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులను ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో అన్ని వార్డుల కౌన్సిలర్లు సమక్షంలో నిర్వహించారు. 400 మంది డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు రండమేజేశన్ డ్రా పద్దతిన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ కళ, తెరాస పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మరియు వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్‌తో పాటు ఇతర వార్డు కౌన్సిలర్లు కూడా హాజరయ్యారు. చైర్మన్‌కు వైస్ చైర్మన్‌కు ముందు వరుసలో కుర్చీని కేటాయించాలి. అలాంటిది వైస్ చైర్మన్‌కు కుర్చీ కేటాయించకుండా వెనకాల కూర్చున్నాడు. చైర్ పర్సన్ తర్వాత అంతటి పదవి విలువ ఉన్న పదవిలో ఉన్న వ్యక్తికి ముందు వరుసలో కుర్చీ ఇవ్వకపోవడంతో అలకబూని వెనకాల కూర్చున్నాడు. అలా కూర్చొని అలిగి వెళ్లినట్లు తెలుస్తుంది. కౌన్సిలర్ల వద్ద నాకు కుర్చీ ఇవ్వకుండా ఇలా చేశారని ఆవేదన వెలిబుచ్చినట్లు సమాచారం. పదవికి తగ్గట్టు ముందు వరుసలో కుర్చీలు వేసి ప్రజాప్రతినిధులను గౌరవించాలని పలువురు కౌన్సిలర్ల వద్ద వాపోయినట్లు తెలుస్తుంది. మున్సిపల్ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెనుక ఆంతర్యం ఏమిటి...?

## చిగురుమామిడి మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ గణిత ఫోరం కరీంనగర్ జిల్లా విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రతిభా పాటవ పోటీలను ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలం లోని అన్ని ప్రభుత్వ, యాజమాన్య పాఠశాలలకు చెందిన 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు, ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు చొప్పున దాదాపు 50మంది విద్యార్థులు ఈ ప్రతిభా పాటవ పోటీలో పాల్గొన్నారు. ఇట్టి ప్రతిభా పాటవ పోటీల్లో తెలుగు మాధ్యమంలో విజేతలైన బి రామ్‌చరణ్ (నవాబుపేట), ఎస్ శ్యాం కుమార్ (నవాబుపేట), కె కార్తిక్ (ఇందుర్తి), ఇంగ్లీష్ మాధ్యమంలో విజేతలైన కే సాయినాథ్ (ఇందుర్తి), కే సిరివెన్నెల (చిన్న ముల్కనూర్), జి అలేఖ్య (రేకొండ) విద్యార్థులకు జడ్పీటీసీ గీకురు రవీందర్, మండల విద్యాధికారి కే శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. విజేతలైన విద్యార్థులను జడ్పీటీసీ గీకురు రవీందర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, ప్రధానోపాధ్యాయులు కానుగంటి రాజమౌళి, ఎస్ఎంసీ చైర్మన్ గంప రమేష్, విద్యార్థి సంఘ నాయకులు చట్ల సమ్మయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు సిఎం లబ్ధిదారు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సహాయనిధి ద్వారా మంజూరైన 8 లక్షల 15 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



## ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.అంజయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ రాజన్న ఆలయ కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేస్తూ దీనికి సహకరించిన ఈవో, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు ముత్యాల మహేందర్‌రెడ్డి, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త :





చందుర్తి సెస్ డైరెక్టర్ కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను మంగళవారం రాత్రి ప్రకటించారు. గత ఐదు రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సురేందర్‌రావును ప్రకటించారు. బిజెపి పార్టీ అభ్యర్థిగా దళిత మోర్చా మండలశాఖ అధ్యక్షులు లింగంపల్లి బాబును పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఏది ఏమైనా చందుర్తి సెస్ ఎన్నికలు అన్ని పార్టీలకు సవాల్‌గా మారాయి.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**27శాతం నుండి ఓబీసీ రిజర్వేషన్లు 52శాతం పెంచాలి**

**1931లో నిలిపివేసిన ఓబీసీ జనాభ లెక్కింపు ప్రారంభించాలి**

చిగురుమామిడి, ప్రభాతవార్త



బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా: ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ (ఐపీఎస్, వీఆర్ఎస్) ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చిగురుమామిడిలో మండల కేంద్రంలో సోమవారం రోజున ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు మాట్లాడుతూ జనాభాలో 52శాతం ఉన్న ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, దానిని 52శాతం ఉన్న ఓబీసీలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పార్లమెంట్, అసెంబ్లీలో రిజర్వేషన్లను అమలు చేయాలని, 1931లో నిలిపి వేసిన జనాభా లెక్కింపును తిరిగి ప్రారంభించాలని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను పున: సమీక్షించాలని, జనాభా పరంగా పెరిగిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలకు కూడా రిజర్వేషన్లు పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాలను సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి అన్ని రాజకీయ నాయకులకు, ప్రజా సంఘాల నాయకులకు, మేధావులకు, యువకులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఎనగంధుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, మండల అధ్యక్షులు చిట్టెల సతీష్, ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, కార్యదర్శి పందిపెల్లి వెంకటేష్, సభ్యులు చిట్టెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దొంగలమర్రి వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం

కొడిమ్యాల ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల దొంగలమర్రి వద్ద భారీ గజమాలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎం.పి. బండి సంజయ్‌కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, మల్యాల మండల అధ్యక్షులు పేరెళ్ళ శ్రావణ్‌రెడ్డి, గంగాధర మండల అధ్యక్షులు కోల అశోక్, బోయినిపల్లి మండల అధ్యక్షులు గుడి రవీందర్‌రెడ్డి, రామడుగు మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, చొప్పదండి నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అభివృద్ధి జాడేది

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్**

కొడిమ్యాల ప్రభాత వార్త:



తెలంగాణలో అభివృద్ధి జాడ ఎక్కడ కనిపించడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.పి. బండి సంజయ్ అన్నారు. ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం పూడూరన చేరుకుంది ఆయన మాట్లాడుతూ డబల్ బెడ్ రూంల పేరుతో ఉద్యోగాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి బిఆర్ఎస్ పేరుతో కేంద్రానికి పోతుందని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి దోచుకొని ఇప్పుడు బిఆర్ఎస్ అంటున్నారని అన్నారు. తెలంగణలో చీప్ లిక్కర్ దందా చేసి ఇరుక్కొని విలవిలలాడుతున్నారని అన్నారు. నన్ను ఎంపి గా గెలిపించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యత అప్పగించారని పేదల రాజ్యమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. పూడూర్‌లో ఖాదీ బండర్‌ను కబ్జా చేయాలని చూసారని అందుకే పద్మశాలీలకు చందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జజగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎం. సత్యనారాయణ, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శోభక్కగాలన్న, మండల బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్‌రెడి, పూడూర్ ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి, బిజెపి నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంరెడ్డి, శ్రీనివాసచారి, పీసరి నాగరాజు, ఎన్. గంగారావు, రామచంద్రరావు, బండ నరసింహారెడ్డి, గౌతంరెడ్డి, కడకుంట్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు కాదు, అభివృద్ధి గురించి మాట్లాడాలి

**కరీంనగర్-జగిత్యాల రహదారి ఎంత వరకు వచ్చింది**
**ధర్మం గురించి మాట్లాడే బండి సంజయ్,**
**ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
విమర్శలు కాదు,అభివృద్ధి గురించి మాట్లాడాలని ధర్మం గురించి మాట్లాడే ఎంపి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలని,సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అసంబద్దమని,కరీంనగర్–జగిత్యాల రహ దారిపై ఎందుకు మాట్లాడడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్,సిఎం కెసిఆర్,ఎమ్మెల్సీ కవితలపై చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు.జగిత్యాలలో బిజెపి ప్రజాసంగ్రామ యాత్ర సభ ప్రజలను వెలవెల బోయిందని,జగిత్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చారో ఎందుకు చెప్పలేదన్నారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి ద్వారా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు.గత ప్రభుత్వాలు బతుకమ్మ పండుగను పట్టించు కోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో బతుకమ్మ ఘాటలను నిర్మించి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.నిత్యం వ్యక్తిగత ఆరోపణలు చేయడం తప్పా అభివృద్ధి గురించి మాట్లాడడం బిజెపి నాయకులను తెలియదన్నారు. ఎమ్మెల్సీ కవిత పులిబిడ్డనే అని, సిబిఐ అధికారులు 7 గంటల పాటు విచారణ చేసిన సహకరించారన్నారు.టిడిపికి చెందిన రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్,సుజనాచౌదరిపై కేసులు పెట్టిన తర్వాత వారు బిజెపిలో చేరితే కేసుల గురించి పట్టించుకోవడం లేదని,బిజెపితో ఉంటే ఓ నీతి లేకుంటే అవినీతా అని ప్రశ్నించారు.వచ్చి 8 ఏళ్లు అవుతున్న కరీంనగర్–జగిత్యాల రహదారి అభివృద్ధికి ఎందుకు నిధులు తీసుకురావడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,అభివృద్ధి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,పట్టణ బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,మండల పార్టీ అధ్యక్షుడు రమేష్,బాల ముకుందం,యూత్ అద్యక్షుడు కత్రోజు గిరి,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేయాలి

**కళ్యాణలక్ష్మితో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు**
**రూ.5 లక్షలు మంజూరు చేయాలి**
**గుల్లపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
ప్రభుత్వాలు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసినప్పుడే ఆయనకు నిజమైన నివారిణి అర్పించినట్లు అవుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గుల్లపేట గ్రామంతో తనకు నాలుగు దశాబ్దాల అనుభంధం ఉందని,ఇక్కడి ప్రజల అండ మర్చిపోలేనని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సంక్షేమ భావన స్ఫూర్తితోనే నేడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.రాజ్యాంగంతోనే ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక స్థానం లభించిందన్నారు. రాష్ట్రాల ఏర్పాటు సరిహద్దుల అంశాన్ని కేంద్రం పరిధిలో ఉంచడంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంద న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హక్కులు పొందలేక పోతున్నామని, తెలంగాణ కోసం ఉద్యమించి రాష్ట్రం సాధిస్తే మెరుగైన ఫలితాలు సౌకర్యాలు లభిస్తాయని ఆశిస్తే నిరాశే ఎదురవు తోందన్నారు. ఎస్సీల జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో నిర్దేశించ డంతోనే నిధులు కేటాయిస్తున్నారని,కేటాయించిన నిధులను అభివృద్ధి కోసం వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని అన్నారు.50వేల కోట్లు కేటాయిస్తే కేవలం 20 వేల కోట్లు మాత్రమే వెచ్చించారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.మరో 30 కోట్లు దారి మళ్లించారని,ఇందిరాగాంధీ పాలనలో



భూమి సేకరించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించామన్నారు. గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పనిచట్టం ప్రవేశపెట్టామన్నారు.రైతుతో పాటు రైతు కూలికి కూడా రైతు బీమా వర్తింపజేయాలని,ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్‌లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు లక్ష రూపాయలు పరిహారంగా ఇచ్చేవాళ్లమని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పరిహారం 5 లక్షలు ఇస్తామని మరిచారని ఎమ్మెల్సీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

**జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

*బెజ్జూర్ ,ప్రభాతవార్త :*
బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీజేపి మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన దిగంబర్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. అనంతరం బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపి కార్యకర్తలుగా ప్రతీ ఒక్కరు గర్వపడాలని, ప్రపంచంలో ఏ పార్టీకి లేనంత మంది 17 కోట్ల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ బీజేపి అని, దేశం కోసం, ధర్మం కోసం స్వచ్ఛందంగా అభివృద్ధే లక్ష్యంగా అవినీతి పాలన అంతమే లక్ష్యంగా



పనిచేసే పార్టీ బీజేపి అని, భారతదేశ వార్షిక బడ్జెట్ 9లక్షల కోట్ల నుండి 39.05 లక్షల కోట్లకు తెచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్రమోదిదని అంతే గాకుండా భారత దేశ రక్షణ వ్యవస్థను పటిష్టం చేసి పొరుగు దేశాలకు ప్రపంచలో జి–20 దేశాలకు అధ్యక్షత వహిస్తుందని అన్నారు. దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, రవాణా వ్యవస్థ, గ్రామీణ అభివృద్ధి అన్ని వ్యవస్థతలు మోదీ నాయకత్వంలో వ్యవస్థలు ఎంతో అభివృద్ధి సాధించాయని అన్నారు. కావున ప్రతీ ఒక కార్యకర్త గ్రామస్థాయిలో బీజేపి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల రామయ్యను నియమిస్తూ నియామకపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనిశ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా ఉపాధ్యాక్షుడు ముత్తు అశోక్, ఓబీసి జిల్లా మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు ఉమ్మెర బాలకృష్ణ, మురళీధర్‌గౌడ్, తేలిబాపు, కృష్ణస్వామి, వసీఉల్లాఖాన్, కిషన్, గోపాల్, రమేష్, శ్రీనివాస్, బషీర్, తిరుపతి, రాజారాం, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జగిత్యా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల గుల్లపేట్ గ్రామంలో భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం దళితబంధు పథకం ద్వారా మెడపట్ల లక్ష్మణ్‌కి మంజూరైన పూజ సెంట్రీగ్ వర్క్స్ షాప్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసమే దళిత బంధు పథకమని,దేశంలో ఎక్కడాలేని విధంగా బడుగు బలహీన వర్గాల కోసం గురుకులాల ఏర్పాటు చేశామని,కుల,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని,తెలంగాణ నూతన సచివాలయం పేరు అంబేద్కర్ పేరుగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారని,డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరులో దళితులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ తిరుపతి,ఎంపిటిసి సురేంధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జాన్,సీనియర్ నాయకులు రాజిరెడ్డి,బాలె శంకర్,ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్‌కుమార్, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు భీమారావు,జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,వైస్ ఎంపిపి సురేంధర్,సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి రెండు ఆదర్శ పాఠశాలల పనులు పూర్తిచేయాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఈనెలాఖరు వరకు మండలానికి రెండు చొప్పున ఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో మన ఊరు మనబడి కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ మండలం నుండి రెండు ఆదర్శ పాఠశాలల చొప్పున 30 పాఠశాలలలో త్రాగునీరు. మూత్రశాలలు, విద్యుత్, పెయింటింగ్ ఇతరాత్ర అన్ని పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలల ఫోటోలను సంబంధిత వెబ్‌సైట్ నందు అప్‌లోడ్ చేయాలని, పాఠశాలల విద్యా కమిటి చైర్మన్‌లను సమన్వయం చేసుకుంటు పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో మాట్లాడుతూ 18 జనవరి 2023 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలోని దృష్టి సమస్య ఉన్న వారు పథకాన్ని వినియోగించుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సోషల్ అడిట్ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల పోరాటాన్ని అడ్డుకున్న పోలీసులు

- రెండు రోజులలో ఒక కోటి రూపాయల వాపస్
- జనవరి 10 వరకు రూ.20 కోట్ల రూపాయల లెక్క తేలుస్తాం
- పోలీసుల సమక్షంలోనే కుదిరిన ఒప్పందం
- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల ఆందోళన కార్యక్రమాన్ని గోదావరిఖని పోలీసులు అడ్డుకున్నారు. మంగళవారం ఉదయం ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయం నుంచి ప్రారంభం అయిన బాధితుల ఆందోళనను అడ్డుకొని ఆందోళన కారులను ఎసిపి కార్యాలయానికి తరలించారు. అక్కడికే ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా నాయకులు గోపగాని మోహన్ గౌడ్ అనారోగ్యం కారణ ంగా ఆయన అన్న ఎసిపి కార్యాలయంకు వచ్చాడు. మరో సబ్ కాంట్రాక్టర్ గుండు రాజు కూడా అందుబాటులో లేని కారణంగా ఆయన సెల్ ఫోన్ ద్వారా మాట్లాడారు. అక్కడ పోలీసు అధికారుల సమక్షంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి కె.రాజన్న సమక్షంలో జరిగిన చర్చల ప్రకారం ఆ ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు కూడా అంగీకరించారు. వీరి ఒప్పందం ప్రకారం మరో రెండు రోజులలో ఒక కోటి రూపాయల నగదు చెల్లించాలని, జనవరి 2023వ





సంవత్సరం 10వ తేదీ వరకు మొత్తం బాధితుల నుంచి వసూలు చేసిన రూ.20 కోట్ల రూపాయల లెక్క పూర్తి చేస్తారు. ఈ ఒప్పందం పోలీసు అధికారుల సమక్షంలో జరగడం నేపథ్యంలో సబ్ కాంట్రాక్టర్లు ఎలాగైనా డబ్బులు వాపస్ వస్తాయని నమ్ముతున్నారు. ఈ ఒప్పందం పోలీసు అధికారుల సమక్షంలో జరగడం వల్ల తమ ఆందోళనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.రాజన్న తెలిపారు. అలాగే కోట్లాది రూపాయలు వసూలు చేసిన 78 మమంది దళారుల నుంచి కూడా వసూలు చేసిన కోట్లాది రూపాయల డబ్బులు మొత్తం వసూలు చేయడానికి కూడా ఆందోళనలు కొనసాగితే పోలీసుల కేసులు, అరెస్టులు కోల్‌బెల్ట్ ఏరియాలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని, ముందు జాగ్రత్తగా పోలీసులు ఈ విధంగా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా మంగళవారం జరిగిన ఆందోళన కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు నాయకులు ఐ.క్రిష్ణ, ఈ.నరేష్, ఎ.వెంకన్న, చిలుక శంకర్, బి.రమేష్, శ్రావణ్, రాంకీ, శ్రీకాంత్, మల్లేష్, నర్సింగ రావు, పూర్ణ చందర్, కుమారస్వామి, తిరుపతి, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈ శ్వర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో కలిసి జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో పర్యటించి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు చిన్న పాటి రుణాలు, కుట్టు మిషనుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జూలపల్లి మండలంలోని 25 మందికి చిన్న పాటి వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావడానికి వ్యాపారం ప్రారంభించేందుకు మొదటి విడతగా 15వేలు ఇప్పటికే మంజూరు చేశామని, రెండవ విడతగా ప్రస్తుతం 35వేలు చెక్కులను అందజేస్తున్నామని, అలాగే మహిళలకు 3 నెలల పాటు శిక్షణ అందించి 46 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, ఎంపిపి కూనుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపిపి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చుక్కారెడ్డి, సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, ఉప సర్పంచ్ కొత్త మల్లేష్, ఎంపిటిసి తమ్మడవేన మల్లేష్, వార్డు సభ్యులు, గ్రామ కో ఆప్షన్ మెంబర్లు, ఈడి ఎస్సీ కార్పొరేషన్, తహసీల్దార్ అబుబాకర్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి జార్తి అంజలీధర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులున్నారు.

# పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

- ఆదనపు కలెక్టర్ మకరంద

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని ఆదనపు కలెక్టర్ మంద మకరంద పేర్కొన్నారు. మండలంలోని పెగడపల్లి, ఐత్‌పల్లి, మద్దులపల్లి, తదితర గ్రామాల్లో పారిశుధ్య పనులను, ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించారు. ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల మురికి కాలువలలో నీరు నిలవడంతో చెత్త పేరుకపోయిందని, చెత్త తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, ఉపాధి హామీ పనులు ఈ నెల 20 లోపు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పలు గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి క్రిష్ణమూర్తి, ఆర్అండ్‌బి ఈఈ సామ్య, తహసీల్దార్ క్రిష్ణ చైతన్య, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో



మహేందర్, ఎఈ ఆదిత్య, ఎపివో వేణు, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, జిట్టబోయిన కొండయ్య, గుర్రం అనూష, ఎంపిటిసీ సభ్యులు గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు రహీం, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు జెరిపోతుల శ్రీనివాస్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ డిఆర్‌డిఓ ఎస్.వినోద్



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** మహిళ సంఘాలకు ఇస్తున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వినోద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య కార్యాలయంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థీకరణ పథకం (పిఎంఎఫ్‌ఎంఇ) లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెస్ కింద ఉత్పత్తులకు ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో ఇట్టి యూనిట్లకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని,ఇట్టి రుణాలు ఉపయోగించుకొని ఆర్థికంగా లాభసాటి పొందాలని అన్నారు. జిల్లా సెర్ప్ ఎపిడి సుదీర్,ఫుడ్ సేఫ్టీ సంస్థ ఎండి డా.ఆంజనేయులు,రమణ,డిపిఎం ఫామ్ ఎస్.వెంకటేష్,ట్రైనర్ ఏపియం నరహరి,హుస్సేన్,లబ్దిదారులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు, హాటళ్ళలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి డాక్టర్ అనూష ఆకస్మిక తనిఖీలు

- కుళ్ళిన పదార్థాలు చూసి ఆశ్చర్యానికి గురైన అధికారులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో హోటళ్ళు, రెస్టారెంట్లుపై మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యకు వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న అధికారులు మంగళవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని డాక్టర్ అనూష ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందంతో పాటు మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యలు పట్టణంలోని హోటల్స్, రెస్టారెంట్లు, స్వీట్ హౌస్‌లో బేకరీలతో పాటు బిర్యానీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు తనిఖీలు చేయగా ఆశ్చర్యపోయే నిజాలు బయటపడ్డాయి. శ్రీరూప బెంగళూరు బేకరీలో పాడైపోయి కుళ్ళిపోయిన పదార్థాలు, ఆదిత్య రెస్టారెంట్‌లో చికెన్ పురుగులు పట్టి కుళ్ళిపోయిన పదార్థాలు, అభిరామ్ రెస్టారెంట్‌లో పాడైపోయిన తినే పదార్థలతో కలిపే రంగులు, ఉల్లిగడ్డలు బయటపడ్డాయి. అధికారులు పాడైపోయిన నమూనాలను సేకరించి వారి వెంట తీసుకెళ్ళారు. సేకరించిన నమూనాలను పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని



వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఇలాంటి తిండి తిని ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని, ఇంట్లోనే పరిశుభ్రమైన ఆహారం వండుకుని తినాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# జనుము విత్తన పంట సాగు చేయించి కొనుగోలు చేయనున్న తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్

- జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణసీడ్స్ కార్పొరేషన్, కరీంనగర్ యానంగిలో జనుము విత్తనాలను రైతుల పొలాలలో ఉత్పత్తి చేయించి కుంటడు బై బ్యాక్ విధానంలో జనుము విత్తనాలను కొనుగోలు చేయనున్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం రైతుల వద్ద నుంచి క్వింటాల్‌కు ఆరు వేల రూపాయల చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందని, ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యవసాయ అధికారిని గానీ, తెలంగాణ సీడ్స్ రీజనల్ మెనేజర్‌ను 9849908754 ద్వారా సంప్రదించాలని సూచించారు.